

కీ॥శే॥ ఖండవెల్లి డేవిడ్ రాజ్ గారు
విశ్వంవాయిస్ మేనేజింగ్ డైరెక్టర్


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 161 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం | 20 ఫిబ్రవరి 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## 24న రైతుల ఖాతాల్లో నిధులు

### అర్హతల్లో మార్పులు, వీరికే..!!

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** రైతులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ నెల 24న రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నా యి. ప్రధాని మోదీ పీఎం కిసాన్ సమ్మాన్ యోజన 19వ విడత నిధులను విడుదల చేసేందుకు ముహూర్తం ఖరారు చేసారు. 24న ప్రధాని బీహార్ లోని భాగల్పూర్ లో అర్హులైన రైతుల ఖాతాల్లో రూ 2వేలు చొప్పున విడుదల చేయనున్నారు. ఈ విడతలో దాదాపుగా 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని మిగతా 2

## అమెరికా దివాళా తీస్తుంది

### నరకాన్ని చవి చూస్తారు: ఎలాన్ మస్క్ హెచ్చరిక



**వాషింగ్టన్ :** భారత్ సహా వివిధ దేశాలకు అమెరికా చేస్తోన్న ఆర్థిక సహకారాన్ని నిలిపివేయడాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ (డోజ్) సమర్థించుకుంది. తీవ్ర ఆర్థిక లోటును ఎదుర్కొంటోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఫండింగ్‌ను ఆపివేయాల్సి వచ్చిందనీ వివరించింది.

**భారత్ సహా :** భారత్ సహా మొజాంబిక్ 10 మిలియన్ డాలర్లు, కంబోడియాలో రెండు ప్రాజెక్టుల కింద 12 మిలియన్ డాలర్లు, ప్రేగ్ సివిల్ సొసైటీ సెంటర్- 32, సెర్బియా- 486, మొల్డోవా- 22, భారత్- 21, బంగ్లాదేశ్- 19, మిగతా 2

## జెలెన్స్కీకి ట్రంప్ మరో షాక్

### మూడేళ్ల క్రితమే ముగించాల్సి ఉండేదంటూ..



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్స్కీపై విరుచుకుపడ్డారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రారంభించినందుకు ఆయనను నిందించారు. ఉక్రెయిన్ పై రష్యా దాడి తర్వాత దాదాపు మూడు సంవత్సరాల క్రితమే యుద్ధాన్ని జెలెన్స్కీ ముగించి ఉండాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు, మూడేళ్ల క్రితమే రష్యాతో ఒప్పందం ద్వారా ముగించి ఉండాలని అభిప్రాయపడ్డారు. అమెరికా-రష్యా చర్చల నుంచి తనను మినహాయించడం పట్ల ఉక్రెయిన్ మిగతా 2

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
## హరీశ్ రావుకు ఊరట



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, రాధా కిషన్ రావుకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే విధించింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని హైకోర్టు ఇచ్చింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో హరీశ్ రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్ రావు, రాధాకిషన్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో అరెస్ట్ చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున వాదనల కోసం న్యాయవాది సిద్దార్థ లూథ్రా వస్తారని మిగతా 2



# ఏపీ రైతులకు 'అమెరికా' సహకారం

- సీఎం చంద్రబాబుతో పెగాసస్ క్యాపిటల్ సంస్థ ప్రతినిధుల భేటీ
- దావోస్ సమావేశంలో చర్చలకు కొనసాగింపు... గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌గా ఏపీ
- మార్కెట్ నుంచి ఫైనాన్స్ వరకు ప్రకృతి సాగుకు తోడ్పాటు
- రైతు నుంచి వినియోగదారుడి వరకు అనుసంధాన వ్యవస్థ
- ప్రకృతి సేద్యం నా కల: ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రైతులకు తోడ్పాటు అందించేందుకు ప్రపంచ వ్యాప్తంగా వివిధ సంస్థలతో కలిసి పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దావోస్ పర్యటనకు వెళ్లినప్పుడు అక్కడ పలు సంస్థలకు ప్రభుత్వ ఆలోచనలను వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని ఆ సంస్థలను ఆహ్వానించారు. అక్కడ సీఎంతో సమావేశమైన అమెరికా సంస్థ పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ ప్రతినిధులు బుధవారం ఏపీకి వచ్చారు. ఆ సంస్థ చైర్మన్ క్రెగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వైజర్ గినా మెక్‌కర్తీ, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సీఈవో కీత్ అగోడా అమరావతి సచివాలయంలో సీఎం చంద్ర బాబుతో సమావేశమయ్యారు. దావోస్ సమా వేశానికి కొనసాగింపుగా

## ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా
## బీజేపీ రేఖా గుప్తా

### ఎవ్వరూ ఊహించని వ్యక్తిని ఢిల్లీ సీఎం చేసిన బీజేపీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** బీజేపీ అంటేనే అనూహ్యం యూపీలో అసలు పెళ్లాం పిల్లలు లేని ఒక సన్యాసిని సీఎం చేసి ప్రజల కోసం పని చేయాలని చెప్పినప్పుడు అంతా ముక్కున వేలేసుకున్నారు. కానీ ఆ యోగీ ఆదిత్యనాథ్ ఇప్పుడు మోడీ లాంటి ఇమేజ్ తో దేశవ్యాప్తంగా పాపులర్ అయ్యారు. బీజేపీ ఎంపిక చేసే సీఎంలు ఎక్కడైనా ఎవ్వరి ఊహాలకు అందరూ.. సర్ ప్రైజ్ గా ఉంటుంది. ఇప్పుడు నేషనల్ మీడియా , విశ్లేషకులు ఎవ్వరూ ఊహించని వ్యక్తిని ఢిల్లీ సీఎంను చేసి ఆశ్చర్యపరిచింది బీజేపీ. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీలో ఘన విజయం సాధించి, సుమారు మూడు మిగతా 2



## అసెంబ్లీకి వెళ్లే దమ్ములేదు

### జగన్‌పై షర్మిల ఫైర్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ ను ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మరోసారి టార్గెట్ చేశారు. అసెంబ్లీకి మిగతా 2

## ఆ రెండు స్థానాలు గెలవాలి

### కుదిరితే మూడోది కూడా..



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా మండలిలో బలం లేని అధికార కూటమి ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎన్నికలు జరుగుతున్న మూడు స్థానాలను గెలుచుకుని సభలో తమ బలాన్ని పెంచుకోవాలని చూస్తోంది. రెండు పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులను ఎట్టిపరిస్థితుల్లోనూ గెలిపించాలని, కుదిరితే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీని కైవసం చేసుకోవాలని పార్టీ నేతలకు టార్గెట్ విధించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ రంగంలోకి దిగి ఈ ఎన్నికలను పర్యవేక్షిస్తుండటంతో మూడు ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో పోరు ఇంట్రస్టింగ్ గా మారింది. ఏపీ శాసనమండలిలో ఇప్పటికీ విపక్షానికే ఎక్కువ బలం ఉంది. ప్రస్తుతం సభలో వైసీపీకి 37 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. అదే సమయంలో టీడీపీ కూటమికి పది మంది ఎమ్మెల్సీలు మాత్రమే ఉన్నారు. ప్రస్తుతానికి మిగతా 2

## ఇక సమరమే !

### చంద్రబాబుకు జగన్ అల్టిమేటం



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక ప్రకటన చేసారు. ఏపీ ప్రభుత్వం రైతులను ముంచేస్తుం దని తీవ్ర ఆరోపణలు చేసారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరు వాత రైతులు నష్టపోతున్నారని చెప్పారు. కనీస ధరలు లేక మిర్చి రైతులు నష్టపోతుంటే ముఖ్యమంత్రి పట్టించుకోవటం లేదని జగన్ ఆరోపించారు. చంద్రబాబు మిర్చి రైతులకు న్యాయం చేసేలా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు. చంద్రబాబు స్పందించకపోతే ఉద్యమం తప్పదని జగన్ హెచ్చరించారు. మిర్చి యార్డులో జగన్ మాజీ సీఎం జగన్ గుంటూరు మిర్చి యార్డు సందర్శించారు. రైతులను పరామర్శించారు. మిర్చి ధర పడిపోవటం పైన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎమ్మెల్సీ కోడ్ అమల్లో ఉండటంతో జగన్ పర్యటన పైన పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అయితే, తాము రాజకీయ సభలు నిర్వహించ టం లేదని.. తాము ఎన్నికల్లో పోటీ చేయటం లేదని చెప్పిన వైసీపీ నేతలు, అసలు రైతుల పరామర్శకు కోడ్ ప్రస్తావన లేదని వివరిస్తున్నారు. అయితే, జగన్ పర్యటన మిగతా 2


## ముడా స్కాంలో
## లోకాయుక్త క్లీన్ చిట్

### కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు ఊరట



**బెంగళూరు :** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు భారీ ఉపశమనం లభించింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్థల కేటాయింపు కేసులో ముఖ్యమంత్రి, ఆయన భార్య, మరో ఇద్దరికి ఆధారాలు లేవని పేర్కొంటూ లోకాయుక్త క్లీన్ చిట్ ఇచ్చింది. దర్యాప్తులో ఎటువంటి నేరపూరిత చర్య జరగలేదని తేలింది. దర్యాప్తులో ఆరోపణలు సివిల్ స్వభావం గలవని.. క్రిమినల్ చర్యలు అవసరం లేదని తేల్చారు. ఈ కేసుకు సంబంధించి సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతిపై వచ్చిన అభియోగాలకు తగ్గ సాక్ష్యాలు లేని కారణంగా నేరు రుజువు చేయలేకపోయినట్లు.. తుది నివేదికను కర్ణాటక హైకోర్టుకు సమర్పించినట్లు విచారణలో పాల్గొన్న అధికారులు వెల్లడించారు. ఈ కేసులో వచ్చిన ఆరోపణలకు సాక్ష్యాధారాలు లేని కారణంగా నేరం రుజువు కాకపోవడంతో తుది నివేదికను మిగతా 2

## పవన్‌పై జగన్
## రూటు మారింది !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం 2025-26 బడ్జెట్ ద్వారా కొత్త ప్రణాళికలతో సిద్ధం అవుతోంది. అటు మాజీ సీఎం జగన్ తన రాజకీయ రూటు మార్చారు. ఇక, ప్రజల్లోనే ఉండాలని భావిస్తున్నారు. ఇందుకు ముహూర్తం ఖరారు చేసారు. ఇదే సమయంలో సీఎం చంద్రబాబును పదే పదే టార్గెట్ మిగతా 2

## తెలంగాణలో
## ఉపఎన్నికలు

### కాంగ్రెస్‌పై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకత మూటకట్టుకుందన్నారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. తెలంగాణ భవన్‌లో బుధవారం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల నిర్వహణ, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరీ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కేసీఆర్ కీలక ప్రసంగం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మిగతా 2



## మంత్రి సుభాష్ పది కాలాల పాటు చల్లగా ఉండాలి

3

## ఎడిటర్ వాయిస్

# 'కుంభమేళా' నేరాలు

కుంభమేళా జరుగుతున్న ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరిన యాత్రికులు ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో శనివారం రాత్రి తొక్కిసలాటలో 18 మంది మరణించడం దిగ్భ్రాంతి కలిగించే విషయం. చనిపోయిన వారిలో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులు ఉండటం కలిచివేస్తుంది. ఈ దుర్ఘటనలో పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఇంకా కొందరి పరిస్థితి విషమంగానే ఉందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తొక్కిసలాటపై ప్రభుత్వం ఇద్దరు అధికారులతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. విచారణ ప్రారంభించిన సదరు కమిటీ అప్పుడే కేంద్ర ప్రభుత్వం, రైల్వేశాఖ వైఫల్యాలను కప్పెట్టేందుకు నానా తంటాలూ పడుతోంది. ప్లాట్‌ఫారాలకు ఒకే పేరు కలిగిన రైళ్లు వస్తాయని రైల్వేస్టేషన్‌లో చేసిన అనౌన్స్‌మెంట్, అప్పటికే ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన మూడు రైళ్లు ఆలస్యం కావడం, ప్రయాణీకుల అనూహ్య రద్దీ, ఇరుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి% ఏవేవో కారణాలను లీకుల రూపంలో వండి వారుస్తోంది. ఉన్నత స్థాయి కమిటీ నివేదిక పూర్తి స్థాయిలో తయారు కాకుండానే నిర్ధారణలకు రావడం బట్టి చివరికి ఏమవుతుందో ఊహించడం పెద్ద కష్టమేం కాదు. గతంలో పలు రైలు ప్రమాదాల విచారణలకు ఏ గతి పట్టించారో ఇదీ అంతేనని అర్థమవుతుంది. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాలు, ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వంలోని పలువురి సంతాపాలు కంటి తుడుపు చర్యలుగానే కనిపిస్తాయి. త్రివేణి సంగమంలో నెల రోజుల పాటు యుపి బిజెపి ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన మహా కుంభమేళాలో, ఆ పేరిట జరిగిన వరుస ప్రమాదాల్లో ఎంత మంది అశువులు బాసారో లెక్కలేదు. గత నెల 29న మౌని అమావాస్య నాడు లక్షలాది మంది ప్రయాగ్‌రాజ్ చేరడంతో పెద్ద ఎత్తున తొక్కిసలాట జరగ్గా 30 మంది చనిపోయారని, 60 మంది వరకు గాయపడ్డారని యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. అంతకు కొన్ని రెట్ల మంది మరణించారని, క్షతగాత్రులయ్యారని ప్రతిపక్షాలు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. కరోనా సమయంలో గంగానదిలో కొట్టుకొచ్చిన మృతదేహాలను గుర్తుకు తెచ్చుకుంటే ప్రతిపక్షాల విమర్శలను కొట్టిపారేయలేం. ప్రయాగ్‌రాజ్‌లో ఇప్పటి వరకు ఏడు అగ్ని ప్రమాదాలు సంభవించాయన్నది ఒక లెక్క, యావత్ దేశాన్నీ నివ్వెరపాటుకు గురిచేసిన మౌని అమావాస్య రోజు నాటి తొక్కిసలాటకూ ఒక చోట అగ్ని రాజుకోవడమే హేతువని తెలుస్తోంది. ఇంతటి ఘోర ఉదంతాలను అటు మోడీ సర్కారు ఇటు యోగి సర్కారు లైట్ తీసుకుంటున్నాయనడానికి వరుస ఘటనలే నిదర్శనాలు. కుంభమేళాకు కేంద్ర ప్రభుత్వం, యోగి సర్కారు కల్పించిన ప్రచారానికి ఆకాశమే హద్దు. మీడియాలో వందల కోట్ల రూపాయల అడ్వర్టయిజ్‌మెంట్లు ఒక ఎత్తు కాగా, ప్రధాన స్రవంతి మీడియాకు అదే పని పెట్టడం మరో ఎత్తు. కుంభమేళాకు వెళ్లకపోతే మానవ జీవితం దండగన్న స్థాయికి ఫోబియాను ప్రజల్లో కల్పించారు. గోడీ మీడియాతో పాటు సంఘ్‌పరివారం సైతం రెచ్చిపోయింది. కుంభమేళాకు ఏడు వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని యోగి సర్కారు ప్రకటించింది కూడా. 40 కోట్ల మంది వస్తారని అంచనా వేసి అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేశామంది. కాని అవి ఎంత డొల్లగా ఉన్నాయో దుర్ఘటనలు విదితం చేస్తున్నాయి. కుంభమేళాతో రెండు మూడు లక్షల కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఊహించినదానికంటే ఇప్పటికే 50 కోట్ల జనం దాటారంటున్నారు. ఇంత మంది పాల్గొంటారని తెలిసి కూడా తగిన ముందస్తు భద్రతా, రక్షణ చర్యలు చేపట్టకపోవడం మోడీ, యోగి ప్రభుత్వాల దారుణ నిర్లక్ష్యానికి పరాకాష్ట. యాత్రికుల ప్రాణాలంటే లెక్కలేనితనం. వరుస తొక్కిసలాటలు, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రమాదకర స్థాయికి చేరిన నీటి, గాలి కాలుష్యం చూస్తుంటే ప్రజల భద్రతకు, ఆరోగ్యానికి లవలేశమాత్రం కేంద్రం, యుపి ప్రభుత్వం బాధ్యతపడలేదని స్పష్టమవుతుంది. ఇవన్నీ కేంద్రం, యోగి ప్రభుత్వ నేరాలుగా పరిగణించాల్సి ఉంటుంది. పలువురు యాత్రికుల ప్రాణాలను హరించిన, ఆస్పత్రుల పాల్జేసిన కుంభమేళా సంబంధ అన్ని దుర్ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను నిర్ధారించి శిక్షిస్తేనే భవిష్యత్తులో యాత్రికులకు కాస్తంత భరోసా సిద్ధిస్తుంది. ఢిల్లీ తొక్కిసలాటకు బాధ్యత వహించి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాజీనామా చేయాలన్న డిమాండ్ ధర్మ సమ్మతమే!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## అమెరికా దివాళా తీస్తుంది

లైబీరియా- 1.5, నేపాల్- 19, మాలీ- 14 మిలియన్ డాలర్ల మేర నిధుల కేటాయింపులను ఇటీవలే రద్దు చేసింది డోజ్.

ఖఇంటర్వ్యూలో..

దీనిపై తాజాగా ఆ డిపార్ట్‌మెంట్ చీఫ్ ఎలాన్ మస్క్ స్పందించారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక అంశాలపై మాట్లాడారు. అమెరికా ఎదుర్కొంటోన్న ఆర్థికలోటు, నిరుద్యోగం, రాబడి- ఖర్చులు, ఉక్రెయిన్‌కు మిలియన్ డాలర్ల కొద్దీ ఆర్థిక ప్యాకేజీని అమలు చేయడం వంట అంశాలు ఈ ఇంటర్వ్యూలో ప్రస్తావనకు వచ్చాయి.

ఆర్థిక లోటు రెండు ట్రిలియన్ డాలర్లు..

ప్రస్తుతం అమెరికా ఎదుర్కొంటోన్న ఆర్థిక లోటు రెండు ట్రిలియన్ డాలర్లుగా ఉందని ఎలాన్ మస్క్ తెలిపారు. గతంలో ఎప్పుడేగానీ ఈ స్థాయిలో ఆర్థిక సంక్షోభం తలెత్తలేదని అన్నారు. తక్షణమే డొనాల్డ్ ట్రంప్ దిద్దుబాటు చర్యలకు దిగాల్సిన అవసరం ఉందని, అలా చేయకపోతే అమెరికా దివాళా తీస్తుందని హెచ్చరించారు.

సగటు పౌరుడు నరకాన్ని చవి చూసే పరిస్థితులు..

దేశంలో నివసించే ఓ సగటు పౌరుడు నరకాన్ని చవి చూసే పరిస్థితులు ఉత్పన్నమౌతాయని స్పష్టం చేశారు. యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ మిషన్‌ను తప్పుపట్టారాయన. ఓ సగటు అమెరికన్ చెల్లించే పన్నులను ఇతర దేశాలకు చెల్లించడం సరికాదని, దీనివల్ల ట్యాక్స్ పేయర్ కనీస సౌకర్యాలకు నోచుకోలేకపోవచ్చని, ఇది వారిలో ఆగ్రహం కలిగిస్తుందని అన్నారు.

అమెరికా దివాళా..

రెండు ట్రిలియన్ డాలర్ల లోటును నియంత్రణలోకి తీసుకురాకపోతే.. అమెరికా దివాళా తీస్తుందని, దీన్ని ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం చాలా ఉందన ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించారు. రాబడికి మించి ఎక్కువగా ఖర్చు చేస్తే ఒక వ్యక్తి అయినా, ఒక దేశం అయినా దివాళా తీయవచ్చని పేర్కొన్నారు.

## జెలెన్స్కీకి ట్రంప్ మరో షాక్

ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాత ఈ వ్యాఖ్యలు వచ్చాయి. సౌదీ అరేబియాలో అమెరికా, రష్యా దేశాల మధ్య జరిగిన శాంతి చర్చలకు ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్ ను ఆహ్వానించలేదు. ఉక్రెయిన్ కు ఆహ్వానం లభించకపోవడంతో ఈ చర్చల ఫలితాన్ని తాము అంగీకరించలేమని జెలెన్స్కీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తన అసహనాన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ట్రంప్ మాట్లాడుతూ.. "మిమ్మల్ని ఆహ్వానించలేదు.. సరే.. మీరు మూడు సంవత్సరాల పాటు యుద్ధంలో ఉన్నారు. దానిని మీరు ముగించి ఉండాలి. యుద్ధాన్ని ప్రారంభించి ఉండకూడదు. ఒక ఒప్పందం కుదుర్చుకుని ఉండవచ్చు." అని అమెరికా అధ్యక్షుడు అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ను ఈ నెలలో కలుస్తానని కూడా అమెరికా అధ్యక్షుడు పేర్కొన్నారు. అంతకు ముందు ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడంపై పుతిన్, జెలెన్స్కీ ఇద్దరితోనూ తాను సంప్రదింపులు జరుపుతున్నానని ట్రంప్ చెప్పారు.

## 24న రైతుల ఖాతాల్లో నిధులు

అధికారులు చెబుతున్నారు.

**ఖాతాల్లో నిధులు :** ప్రధాని మోదీ ఈ నెల 24న బీహార్ లో 19వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ యోజన నిధులను విడుదల చేయనున్నారు. ప్రధాని మోదీ ఈ పథకాన్ని 2019 లో ప్రారంభించారు. ప్రతీ ఏటా రైతు లకు రూ 6 వేలు పెట్టుబడి సాయంగా అందిస్తున్నారు. రూ 6 వేలను మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ప్రతీ నాలుగు నెలలకు రూ 2 వేలు చొప్పున ఈ నిధులను ప్రతీ ఏటా అందిస్తున్నారు. ఏప్రిల్ నుండి జూలై వరకు, ఆగస్టు నుండి నవంబర్ వరకు, డిసెంబర్ నుండి మార్చి వరకు రైతుల ఖాతాలకు నేరుగా డబ్బును రైతుల ఖాతాల్లోకి జమ చేస్తోంది.

ఈ కేవైసీ తప్పనిసరి

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ప్రయోజనం దక్కాలంటే ఈ-కేవైసి ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం రైతులకు సూచిస్తోంది. ఈ-కేవైసి పూర్తి చేసిన రైతులకు మాత్రమే ఈ విడత నిధులు జమ అవుతాయని అధికారులు వెల్లడించారు. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి రైతులు భూమి ధృవీకరణ చేయించుకోవడం తప్పనిసరి. ఈ-కెవైసి చేయించుకోని లేదా భూమి ధృవీకరణ చేయించుకోని రైతులు ఈ వాయిదా నిధులు జమ కావని చెబుతున్నారు.

## హరీశ్ రావుకు ఊరట

పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బీజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది. కాగా, ఇటీవలే ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్ రావు పీఏను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్ రావు పీఏ వంశీకృష్ణతోపాటు ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయడంతోపాటు బెదిరింపులకు పాల్పడిన ఆరోపణలతో వంశీకృష్ణతోపాటు సంతోష్ కుమార్, పరశురాములును అదుపులోకి తీసుకున్నారు. చక్రధర్‌కు బెదిరింపు కాల్స్, మెసేజ్‌లు చేస్తూ డబ్బులు వసూలు చేశారని ముగ్గురు నిందితులపై ఆరోపణలు ఉన్నాయన్నారు. కేసులో ఏ1గా హరీశ్ రావు, ఏ2గా రాధాకృష్ణన్ రావు ఉన్నారు. సిద్దిపేట జిల్లాలో చక్రధర్ గౌడ్ ఎలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా వంశీకృష్ణ, సంతోష్ కుమార్, పరశురాములు కలిసి ఓ రైతు గుర్తింపు కార్డులతో సిమ్ కార్డు కొనుగోలు చేసి బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపణలున్నాయి.

## బీజేపీ రేఖా గుప్తా

దశాబ్దాల తర్వాత రాష్ట్రంలో అధికారం సంపాదించింది. ఫిబ్రవరిలో జరిగిన ఈ ఎన్నికల ప్రచారం అద్భుతమైనదిగా నిలిచింది. ఇప్పుడు ఎన్నికల ప్రక్రియ పూర్తయి, కొత్త ముఖ్యమంత్రిని ప్రమాణ స్వీకారం చేయించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తాజా జాతీయ మీడియా నివేదికల ప్రకారం, బీజేపీ రేఖా గుప్తాను ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా ఎంపిక చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించిన అనధికారిక ప్రకటన కూడా త్వరలో వెలువడే అవకాశం ఉంది. బీజేపీకి గత కొన్నేళ్లుగా ఆమె నమ్మకస్తురాలిగా ఉండటమే కాక, పార్టీ నాయకత్వం ఆమెపై పూర్తి విశ్వాసం ఉంచినట్లు తెలుస్తోంది. రేఖా గుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడం విశేషం.. ఒక సాధారణ బ్యాంకు ఉద్యోగి కుమార్తె అయిన ఆమె, రాజకీయంగా ఎదిగి ఇప్పుడు ముఖ్యమంత్రి పదవిని అందుకోబోతున్నట్టు సమాచారం. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే, న్యూ ఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మను బీజేపీ డిప్యూటీ ముఖ్యమంత్రిగా నియమించింది. కేజ్రివాల్‌పై విజయం సాధించిన పర్వేష్ వర్మనే సీఎం అవుతారని అందరూ భావించారు. అయితే, బీజేపీ అంచనాలను తారుమారు చేస్తూ రేఖా గుప్తాను ముఖ్యమంత్రిగా ప్రకటించింది.

## లోకాయుక్త క్లీన్ చిట్

కోర్టుకు సమర్పిస్తున్నట్లు లోకాయుక్త పోలీసులు ముడా కేసులో ఫిర్యాదుదారు అయిన సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణకు లేఖలో వెల్లడించారు. ముడా స్థల కేటాయింపులో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇతరులు అవకతవకలకు పాల్పడ్డారని ఫిర్యాదులో ఆరోపించారు. భారత శిక్షాస్మృతి, అవినీతి నిరోధక చట్టం, బినామీ లావాదేవీల (నిషేధం) చట్టం, కర్ణాటక భూ కబ్జా చట్టంలోని అనేక సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే, లోకాయుక్త దర్యాప్తులో ఎటువంటి క్రిమినల్ తప్పు జరగలేదని తేలింది. అందువల్ల నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ తుది నివేదిక సమర్పించబడింది. క్లీన్ చిట్ ఇచ్చినప్పటికీ 2016, 2024 మధ్య ముడా చేసిన పరిహార భూకేటాయింపులను ఇప్పటికీ దర్యాప్తు చేస్తామని లోకాయుక్త తెలిపింది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. తదుపరి దర్యాప్తు అనంతరం సీఆర్పీసీ సెక్షన్ 173(8) కింద మరొక నివేదిక కోర్టుకు సమర్పించబడుతుంది.

## ఏపీ రైతులకు 'అమెరికా' సహకారం

జరిగిన ఈ భేటీలో రానున్న రోజుల్లో కలిసి పని చేసే అంశాలపై చర్చించారు. ప్రకృతి సేద్యంలో భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం, రైతు నుంచి వినియోగదారుడి వరకు ఎండ్ టూ ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెట్ డెవల్‌పమెంట్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు ఈ సంస్థలు సహాయపడనున్నాయి. పబ్లిక్, ప్రైవేట్ సంస్థల నుంచి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు సహకారాన్నిస్తాయి. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఏపీని గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్‌గా ప్రమోట్ చేస్తాయి. ఈ మేరకు రైతుసాధికార సంస్థతో పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్స్, ప్రొడ్యూసర్ ట్రస్ట్ సంస్థలు ఒప్పందం చేసుకోనున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్రంలో అవకాశాలను, ప్రభుత్వ లక్ష్యాలను, ప్రస్తుత పరిస్థితులను ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయని, ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతోందని, రానున్న రోజుల్లో ఆహార ఉత్పత్తుల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేవి కీలకం కానున్నాయని సీఎం చెప్పారు. ఈ దిశగా రైతులను, ఉత్పత్తిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రకృతి సేద్యం తన కల అని సీఎం చెప్పారు. దీనికి సహకరించాల్సిందిగా ఆసంస్థల ప్రతినిధులను కోరారు. కాగా, రాష్ట్రంలో ప్రస్తుతం 12.5 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం జరుగుతోంది. 2028-29 నాటికి 40 లక్షల మంది రైతుల్ని ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి, తద్వారా 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాగు జరిగేలా చూడాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## అసెంబ్లీకి వెళ్లే దమ్ములేదు

వెళ్లి ప్రజా సమస్యలపై పాలకపక్షాన్ని నిలదీసే దమ్ము , ధైర్యం వైసీపీ అధ్యక్షుడికి లేవంటూ విమర్శించారు. ప్రజలు 11 మందిని గెలిపిస్తే శాసనసభకు రాకుండా మారం చేసే వైసీపీ అధ్యక్షుడికి, ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ప్రజల మధ్య తిరిగే అర్హత లేదని చెప్పారు. నిన్న విజయవాడలో మాజీ ఎమ్మెల్యే వంశీ పరామర్శకు వెళ్లిన జగన్ వైఖరిని విమర్శిస్తూ ఆమె ఎక్స్ లో ట్వీట్ చేయడం చర్చనీయాంశమవుతోంది. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఆ ట్వీట్ చేసినా ఎక్కువగా వైసీపీ అధినేతనే టార్గెట్ చేయడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. గుంటూరులో మిర్చి రైతులను పరామర్శించిన జగన్.. అసెంబ్లీకి వెళ్లి అధికార పక్షాన్ని నిలదీయలేరా అంటూ షర్మిల నిలదీశారు. ఈ రోజు ఆమె ఎక్స్ వేదికగా అధికార పక్షంతోపాటు, విపక్షంపైనా విమర్శల దాడి చేయడంపై చర్చ జరుగుతోంది. "సీఎం చంద్రబాబు గారి సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్. పథకాల అమలు ఎప్పుడు అని అడిగితే 9 నెలల్లో 90 కారణాలు చెప్పారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలపై , సూపర్ సిక్స్ పథకాలపై మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈనెల 28న ప్రవేశపెట్టే బడ్జెట్ లో సూపర్ సిక్స్ పథకాలకు అగ్రభాగం నిధులు కేటాయించండి. అన్ని పథకాలను ఈ ఏడాది నుంచే అమలు చేయండి. ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోండి." అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి ట్వీట్ చేసిన షర్మిల పనిలో పనిగా తన సోదరుడు, మాజీ సీఎం జగన్ పైనా విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. "కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించాల్సిన %జూ%కి అసెంబ్లీకి వెళ్ళే దమ్ములేదు. జగన్ మోహన్ రెడ్డి గారికి నేరస్థులను, దౌర్జన్యం చేసిన వాళ్ళను జైలుకెళ్లి పరామర్శించే సమయం ఉంటుంది కానీ.. ప్రజల కోసం అసెంబ్లీకి వెళ్లేందుకు మాత్రం మొహం చెల్లదు. ప్రెస్ మీట్ లు పెట్టీ పురాణం అంతా చెప్పే తీరిక దొరుకుతుంది కానీ అసెంబ్లీలో పాలకపక్షాన్ని నిలదీసే ధైర్యం జగన్ గారికి లేదు. ప్రజలు 11 మందిని గెలిపిస్తే శాసనసభకు రాకుండా మారం చేసే వైసీపీ అధ్యక్షుడికి, పార్టీ ఎమ్మెల్యేలకు ప్రజల మధ్య తిరిగే అర్హత లేదు. ప్రజల సమస్యల మీద మాట్లాడే నైతికత అసలే లేదు. వైసీపీ ఎమ్మెల్యేలు ఈ సారైనా అసెంబ్లీకి వెళ్ళాలని డిమాండ్ చేస్తున్నాం. సభా వేదికగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి. ఈ సారి కూడా అసెంబ్లీకి వెళ్ళే దమ్ము లేకుంటే వైసీపీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామాలు చేయాలి." అంటూ షర్మిల డిమాండ్ చేశారు. అయితే షర్మిల ట్వీట్ పై వైసీపీ ఇప్పటివరకు ప్రతిస్పందించలేదు.

## ఆ రెండు స్థానాలు గెలవాలి

ఆరు ఖాళీలు ఉండగా, అధికార బలంతో ఆ ఆరూ గెలుచుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నిక జరుగుతున్న మూడు చోట్లా కూడా గెలిచి వైసీపీ బలాన్ని తగ్గించాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానాల్లో ఉభయగోదావరి, క్రిష్ణా-గుంటూరు నియోజకవర్గాల్లో ప్రస్తుతం పీడీఎఫ్ నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తాజా ఎన్నికల్లో వారితోనే టీడీపీ కూటమి తలపడుతోంది. గోదావరి జిల్లాల పట్టభద్ర స్థానానికి కూటమి అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్, క్రిష్ణా-గుంటూరు జిల్లాల స్థానానికి మాజీ మంత్రి ఆలపాటి రాజా పోటీ చేస్తున్నారు. వీరిద్దరి గెలుపు కోసం టీడీపీతోపాటు జనసేన, బీజేపీ కార్యకర్తలు కూడా కృషి చేస్తున్నారు. ఈ రెండు స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా ఆరు నెలలుగా టీడీపీ పకడ్బందీగా పనిచేస్తోంది. గ్రామగ్రామాన ఓటర్ల చేర్పును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. దీంతో గత ఎన్నికల కంటే రెట్టింపు సంఖ్యలో పట్టభద్ర ఓటర్లు నమోదయ్యారు. కొత్తగా చేరిన ఈ ఓటర్ల బలంతో గెలుపుపై కూటమి ధీమా వ్యక్తం చేస్తున్నా.. ఏదో అనుమానం ఆ పార్టీని వెన్నాడుతోందని అంటున్నారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో టీడీపీ పోటీ చేయకపోయినా సిటింగ్ ఎమ్మెల్సీ రఘు వర్మకు మద్దతు ప్రకటించడంతో ఆ ఎన్నిక ఇంట్రస్టింగుగా మారింది. తాజా ఎన్నికల్లో విపక్షం వైసీపీ పోటీ చేయకపోయినా, ప్రభుత్వం మాత్రం ఎన్నికను చాలెంజింగ్ గా తీసుకుందని చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో గెలవడం వల్ల ఒనగూరే ప్రయోజనం కన్నా, పొరపాటున ఫలితం తారుమారైతేనే కూటమికి పెద్ద నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని విశ్లేషిస్తున్నారు. రెండు గ్రాడ్యుయేట్ స్థానాలకు జరుగుతున్న ఎన్నిక ఐదు ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రజల నాడి ఎలా ఉందో తెలుస్తుందని అంటున్నారు. 9 నెలల పాలనకు ఈ ఎన్నికల ఫలితాలు ఓ రిఫరెండంగా భావించాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా, సార్వత్రిక ఎన్నికలకు ఏడాది ముందు జరిగిన మూడు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూడటాన్ని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. ఆ ఎన్నికల ఫలితాలు డేంజర్ బెల్ మోగించినా అప్పటి ప్రభుత్వ పెద్దలు పట్టించుకోకపోవడంతో తగిన మూల్యం చెల్లించారని అంటున్నారు. ఈ కారణంగానే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఎలాగైనా గెలిచి తీరాల్సిందేనంటూ మంత్రులు, ఎమ్మెల్యేలకు టార్గెట్ పెట్టారని చెబుతున్నారు.

## ఇక సమరమే !

సమయంలో భద్రతా పరంగానూ చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. కోడ్ పేరుతో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును జగన్ తప్పు బట్టారు. రైతులకు పరామర్శ జగన్ పర్యటన వేళ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రైతులను పరామర్శించిన జగన్ వారు ఎంతకు సరుకు అమ్ముకుంటారనే అంశం పైన ఆరా తీసారు. వారి స్వగ్రామాల్లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే సమయంలో జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. రాష్ట్రంలో ఏ పంటకు కనీసం మద్దతు ధర లేదని, మిర్చి రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. తమ ప్రభుత్వంలో అత్యధిక మద్దతు ధర ఇచ్చి రైతుల్ని ఆదుకున్నామని చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడటానికి వస్తుంటే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అండగా నిలుస్తాం కూటమి ప్రభుత్వం పైన ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని జగన్ చెప్పుకొచ్చారు. తన హయాంలో రైతుల కోసం ప్రతీ గ్రామ సచివాలయంలో ఆర్బీకే ల ద్వారా అందించిన సేవలను గుర్తు చేసారు. టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా రైతులకు కావాల్సిన విధంగా సాయం చేసామని వివరించారు. అమరావతి లో ఉన్న చంద్రబాబుకు సమీపంలోనే గుంటూరు మిర్చి యార్డులో కష్టాల్లో ఉన్న రైతులను పరామర్శించటానికి సమయం దొరకలేదని ధ్వజమెత్తారు. సచివాలయానికి - మిర్చి యార్డుకు ఎంత దూరం ఉందని పరామర్శకు రాలేదని నిలదీసారు. తిరిగి వైసీపీ ప్రభుత్వం వస్తుందని జగన్ ధీమా వ్యక్తం చేసారు. రైతుల సమస్యల పై స్పందించక పోతే ఉద్యమం తప్పదని జగన్ తేల్చి చెప్పారు.

డొక్కు వాహనాల్లో జగన్-కనిపించని పోలీసులు-వైసీపీ ఫైర్..!

ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గుంటూరు మిర్చియార్డుకు ఇవాళ చేపట్టిన టూర్ లో భద్రతా లోపాలు కనిపించాయి. ముఖ్యంగా జడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్నప్పటికీ పోలీసులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారని వైసీపీ ఆరోపిస్తోంది. అలాగే గుంటూరు మిర్చి మార్కెట్ యార్డు దగ్గర పోలీసు సిబ్బంది కనిపించలేదని తెలిపింది. వైఎస్ జగన్‌కు శాంతిభద్రతల సమస్యలు సృష్టించేందుకు ఉద్దేశపూర్వక కుట్ర చేస్తున్నారంటూ పార్టీ నేత అంబటి రాంబాబు ఆరోపించారు. శాంతిభద్రతల ఆందోళనలు సృష్టిస్తూ రైతుల గొంతులను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. భద్రతను తీసివేయడం అనేది సమస్యలను సృష్టించడానికి ప్రణాళికాబద్ధమైన ప్రయత్నం అన్నారు. ప్రభుత్వ తీరు అత్యంత అరాచకంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు భద్రతను తగ్గిస్తోందని అంబటి గుర్తుచేశారు. జగన్ టూర్‌కు అరిగిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను ఇచ్చారని అంబటి ఆరోపించారు. సమీక్ష కూడా నిర్వహించకుండా భద్రతను తగ్గించారన్నారు. జగన్ జిల్లా పర్యటనల్లోనూ పోలీసుల నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి యార్డ్ పర్యటనపై కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని, కానీ తాము ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టలేదని గుర్తుచేశారు. అలాగే ప్రచారం కూడా చేయట్లేదన్నారు. కనీసం మిర్చి యార్డులో మైకు కూడా వాడట్లేదన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మిర్చి యార్డ్ పర్యటనకు ఎన్నికల కోడ్ వర్తించదన్నారు. పోలీసులు ఒక మాజీ ముఖ్యమంత్రి ఇవ్వాల్సిన సెక్యూరిటీ ఇచ్చి తీరాల్సిందేనని అంబటి తెలిపారు. ఎన్నికల కోడ్ వంక పెట్టి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ఇబ్బంది పెడితే వాళ్లే ఇబ్బంది పడతారన్నారు. పోలీస్ అధికారులు ఇది గుర్తుపెట్టుకోవాలన్నారు. మిర్చి ధర సగానికి సగం పడిపోయింది మిర్చి రైతుల గోడు వినటానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరు మిర్చి యార్డ్ వస్తున్నారని, ఈ ప్రభుత్వంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని అంబటి ఆరోపించారు. తమ ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేని పంటను ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేసిందని ఆయన గుర్తుచేశారు.

## రూటు మారింది !

చేస్తున్న జగన్.. గతం కంటే భిన్నంగా పవన్ పైన మాత్రం మౌనం పాటిస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాల్లో పవన్ ను విస్మరిస్తున్నారు. జగన్ అసలు ఎందుకు పవన్ పైన ఎలాంటి విమర్శలు చేయటం లేదు.. దీని వెనుక ఉన్న వ్యూహం ఏంటి.... జగన్ వ్యూహం మారిందా మాజీ సీఎం జగన్ రోడ్డు పైకి వస్తున్నారు. ప్రభుత్వానికి హెచ్చరికలు చేస్తున్నారు. ఎన్నికల్లో ఓడిన తరువాత తొలి సారిగా రైతుల సమస్యల పైన ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. గత ఎనిమిది నెలల కాలంలో పలు సందర్భాల్లో కూటమి ప్రభుత్వం పైన జగన్ విమర్శలు చేసారు. చంద్రబాబు లక్ష్యంగానే జగన్ ఆరోపణలు కొనసాగుతున్నాయి. పవన్ పైన మాత్రం ఎలాంటి ఆరోపణలు చేయ టం లేదు. వైసీపీ నేతలు.. ఆ పార్టీ మద్దతుగా సోషల్ మీడియా మాత్రం పవన్ లక్ష్యంగా ఆరోపణలు కొనసాగిస్తోంది. జగన్ మాత్రం ప్రభుత్వాన్ని టార్గెట్ చేసే క్రమంలో అసలు పవన్ ప్రస్తావన చేయటం లేదు. చంద్రబాబు పైన మాత్రమే గురి పెడుతున్నారు. చంద్రబాబు పై గురి ఎన్నికల ప్రచారం వరకు చంద్రబాబు తో పాటుగా పవన్ ను ఉద్దేశించి జగన్ పలు ఆరోపణలు చేసారు. పవన్ వివాహాల గురించి విమర్శలు చేసారు. ఇప్పుడు ఇంత సడన్ గా పవన్ గురించి ఎలాంటి ఆరోపణలు చేయకపోవటం చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబును మాత్రమే టార్గెట్ చేస్తూ.. పవన్ ను విస్మరించటం వ్యూహాత్మకమా.. లేక,చంద్రబాబును మాత్రమే జగన్ తన రాజకీయ ప్రత్యర్థిగా భావిస్తున్నారా అనే చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో మొదలైంది. పవన్ ను టార్గెట్ చేసిన కారణంగానే గోదావరి జిల్లాల్లో, సీమ ప్రాంతంలోనూ బలమైన వర్గం మద్దతు తనకు దూరమైందనే నివేదికలతో జగన్ ఇప్పుడు వ్యూహం మార్చినట్లు కనిపిస్తోంది. పవన్ పేరెత్తకుండానే చంద్రబాబు పైన గురి పెట్టటం ద్వారా మొత్తంగా ప్రభుత్వం పైనే టార్గెట్ చేసినట్లవుతుందనే వాదన వినిపిస్తోంది. కూటమిలో చోటు చేసుకుంటున్న పరిణామాలతో పవన్ కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నారనే చర్చ కొనసాగుతోంది. ఈ సమయంలోనే చంద్రబాబు పైన దాడి తీవ్రత పెంచటం జగన్ వ్యూహంగా స్పష్టం అవుతోంది. జగన్ వరుసగా ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నా.. పవన్ సైతం మౌనంగానే ఉంటున్నారు. కూటమిలో పరిణామాలతోనే జగన్ తన రూటు మార్చినట్లు వైసీపీ నేతలు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో పవన్ మౌనం ఆసక్తి కరంగా మారుతోంది. దీంతో, రానున్న రోజుల్లో జగన్ - పవన్ ఇద్దరి రాజకీయం ఏ విధంగా ఉంటుందనేది కీలకంగా మారనుంది.

## ఉపఎన్నికలు

విఫలమైందన్నారు కేసీఆర్. ప్రజల కోసం పోరాటాలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ తెలంగాణ అస్థిత్వ పార్టీ అని.. తెలంగాణ కోసం బీఆర్ఎస్ మాత్రమే పోరాడగలదని అన్నారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే తెలుసన్నారు. వందశాతం తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు కేసీఆర్. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఏడాది పొడవునా బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రతినిధుల సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సిల్వర్ జూబ్లీ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుందని కేసీఆర్ తెలిపారు. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు, ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు కేసీఆర్ తెలిపారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్నారు కేసీఆర్. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ బీఆర్ఎస్ కాదన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన పార్టీ అని అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉపఎన్నికలు ఖాయమని కేసీఆర్ అన్నారు. ఆ స్థానాల్లో బీఆర్ఎస్ గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని.. ఇక కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో భవిష్యత్ లేదని వ్యాఖ్యానించారు..

## భారత్‌దేశ రియల్ హీరో ఛత్రపతి జయంతి సందర్భంగా ర్యాలి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో ఛత్రపతి శివాజి జయంతి సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ విశ్వ హిందూ మరియు బిజెపి కార్యకర్తలు ఆధ్వర్యంలో లారియూనియన్ ఆఫీస్ నుండి రాజగోపాల్ సెంటర్ వరుకు భారీ ర్యాలి నిరహించారు.అయితే ఈ ర్యాలిలో పాల్గొన్న మహిళలు ఛత్రపతి చిత్ర పటానికి హారతి ఇచ్చి పెద్ద ఎత్తున జయహో జయహో ఛత్రపతి అని నినాదాలు చేశారు. అయితే ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఛత్ర పతి శివాజి యొక్క గొప్పతనాన్ని వివరించారు. పరాయి స్త్రీని ఎలా గౌరవించారో తెలిపారు.అందుకే ఆయన భారతదేశ చరిత్రలో మకుటం లేని మహారాజుగా నిలిచారన్నారు. ఎందరో రాజులు భారత్ దేశాన్ని పాలించినా అందులో ఛత్రపతి ప్రత్యేకం అని అన్నారు. అయన జీవిత చరిత్ర ఆధారంగా ఎన్నో చినిమాలు వచ్చాయ్ అని అవి చూస్తుంటే అందుకే నేటికీ మరియు రాబోయే యుగాలు ఎన్ని మారినా ఛత్రపతి శివాజి పేరు చరిత్రలో నిలిచిఉంటుందన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పేరాబత్తులకు మద్దతుగా కొత్తపేటలో ప్రచారం

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా కొత్తపేటలో టిడిపి శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 139వ బూతు పరిధిలోని ఎమ్మెల్సీ ఓటర్ల ను కలిసి ఓటు అభ్యర్థించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించవలసినదిగా బీర ఇస్సాక్ గుబ్బల మూర్తి బూత్ కన్వీనర్ మండేపూడి వెంకటేశ్వరరావు( శ్రీను) ఓటర్లను కోరారు.



### వివిధ స్టూడెంట్ విభాగాలతో
# సజ్జల సమావేశం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ యూత్, స్టూడెంట్, ఇంటెలెక్చువల్ విభాగాలతో సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి రామచంద్రపురం పిల్లి సూర్యప్రకాష్ పాల్గొన్నారు. అయితే ఈ సమావేశాన్ని ఉదేశించి సజ్జల మాట్లాడుతూ అన్ని రంగాలలో కీలక పాత్ర యువతదే, సొసైటీలో తమ బాధ్యతను గుర్తించి ముందుకెళ్ళాల్సిన దశ,అన్నింటికీ పునాది ఈ దశ నుంచే ఉంటుంది, రాజకీయాల్లో యువత పాత్ర ఎంత ఎక్కువగా ఉంటే నిర్ణయాలు అంత బావుంటాయి, దివంగత మహానాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మంచి ఆశయాలు, ఆలోచనలే పునాదిగా, కోట్లాదిమంది అభిమానం పెట్టుబడిగా మన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం ప్రారంభమైం దన్నారు. అలానే పిల్లి సూర్యప్రకాష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మాజి సిఎం జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందించారని అయితే ప్రజా తీర్పు వలన అధికారం కోల్పోయినా గాని, ప్రజలలో ఏమాత్రం ప్రజాధరణ పోలేదని అన్నారు.అలానే పార్టీ బలోపేతానికి యువత తమ వంతు కృషి చేయాలనీ కోరారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్య కర్తలకు తగిన గుర్తింపు ఇస్తామని అన్నారు. అలానే రాష్ట్రంలో అధికార పార్టీ వాళ్ళు దాడులు చేస్తున్నారని వాటిని ఎదుకోవడా నికి సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,జక్కంపూడి రాజా,పానుగంటి చైతన్య, రవిచంద్ర, వై.ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి మరియు జిల్లాల విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ధర్మసూత్రం ఫౌండేషన్ చోడిశెట్టి సురేష్ కుమార్ సింగిరెడ్డి గోవింద స్వామి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి కార్యక్ర మం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా యువకులుతో బైక్ ర్యాలీ వాడపాలెం గ్రామంలో ప్రారంభించి స్వతంత్ర సమరయోధులు విగ్రహాలు కి పూలమాలలు వేసి అనంతరం కొత్తపేట సెంటర్ నుండి బొడిపాలెం వంతెన నుండి నెరుగా వాడపాలెం శివాజీ విగ్రహం దగ్గర ర్యాలీ ముగించారు. అనంతరం శివాజీ విగ్రహానికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, ఆర్ యస్ యస్ కోనసీమ ప్రముక్ జగదీష్, గ్రామ పెద్దలు పూలమాలలు, పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం కోనసీమ ప్రముక్ జగదీష్ మాట్లాడుతూ చరిత్రలో గొప్ప యోధులు, సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేర్లలో ఛత్రపతి శివాజీ పేరుకు ఎంతో ప్రత్యేకత ఉంది.ఆయన పేరు ఉంటే హిందూ మతం ఉత్సాహంతో ఉప్పొంగిపోతుంది. చిన్నతనంలోనే మొఘలుల దాడులలో హిందూ మతం అంతరించి పోతుందని, వారితో యుద్ధంలో ఓడిపోయి అందరూ చేతులెత్తేసిన వేళ శివాజీ మహారాజు మండే నిప్పు కణికలా దూసుకొచ్చాడు.మొగల్ రాజులతో ఎంతో వీరోచితంగా పోరాడాడు.అందుకే హిందూ మతాన్ని కాపాడిన ఘనత ఒక్క మరాఠా మహారాజు శివాజీకే దక్కుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు ఆ యోధుడి జన్మదినోత్సవాన్ని భారతదేశ వ్యాప్తంగా ఒక వేడుకలా జరుపుకుంటారు.ముఖ్యంగా మహా రాష్ట్రలో ఒక పండుగలా నిర్వహిస్తారు.చరిత్రను పరిశీలిస్తే, 1674లో శివాజీకి చక్రవర్తిగా పట్టాభిషేకం జరిగింది.అంతటి గొప్ప వీరయోధుడి 394వ జయంతి నేడు జరుపుకోవడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు,రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ,కట్టా శ్రీను,పలాటి మాధవ స్వామి, గొల కోటి వెంకటేశ్వరరావు,బండారు వెంకన్న, శీలం శ్రీను, వకాడ శ్రీను, గోనెమడతల కనకరాజు, ఆర్ యస్ యస్ టి.అంజినేయులు, ధర్నాల శేఖర్, కోటిపల్లి దామోదర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామచంద్రపురం చేరుకున్న 8 ప్రపంచ దేశాల సైకిల్ యాత్ర

**- పర్యటన చేస్తున్న ముత్తు సెల్వన్‌ను అభినందించిన మంత్రి తండ్రి సత్యం**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రాణవాయువు (ఆక్సిజన్) అందక ఏ ఒక్కరూ చనిపోకూడదనే లక్ష్యంతో తమిళనాడులోని కోయంబత్తూర్‌కు చెందిన ముత్తు సెల్వన్ సైకిల్‌పై ఆసియా దేశాల పర్యటన చేస్తున్నారు. పర్యా వరణ పరిరక్షణ ధ్యేయంగా 10 లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యం గా 2021 డిసెంబర్ 28న చేపట్టిన సైకిల్ యాత్ర బుధవారం సాయంత్రం రామచంద్రపురం చేరుకుంది.సైకిల్ యాత్ర చేపట్టిన ముత్తు సెల్వాన్ కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి సత్యం మర్యాదపూర్వకంగా కలిశారు. గడచిన కోవిడ్ మహమ్మారి సమయంలో ఎంతోమంది ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయారని, అలాంటి పరిస్థితి పునరావృతం కాకూ డదనే నినాదంతో 10 లక్షల మొక్కలు నాటాలన్న లక్ష్యంతో ఈ సైకిల్ యాత్ర చేపట్టినట్టు సెల్వన్ వివరించారు. ఐదు సంవత్సరా ల పాటు సాగే ఈ సాహస యాత్రలో ఇండియా, నేపాల్, బంగ్లా దేశ్, వియాత్నం మయన్మార్, బ్యాంకాక్, థాయిలాండ్ తదితర దేశాల మీదగా ప్రయాణించి వచ్చే 2027 డిసెంబర్ 27 నాటికి దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి సమక్షంలో యాత్ర ముగుస్తుందని వెల్లడించారు. ఇప్పటికే 7 లక్షల 14 వేల 300 మొక్కలు నాటామని, మరో 2 లక్షల 87 వేల మొక్కలు నాటాల్సి ఉందన్నారు. యాత్రలో ఇప్పటికే 29 వేల 650 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేశానని, మరో 14 వేల కిలోమీటర్ల దూరం సైకిల్ యాత్ర చేయాల్సి ఉందన్నారు. ఈ యాత్ర ప్రపంచ రికార్డు అని, తన సైకిల్ బరువు 120 కేజీలు ఉంటుందని వివరించారు.మంచి లక్ష్యంతో సైకిల్ యాత్ర చేపట్టిన ముత్తు సెల్వన్‌ను అభినందిస్తూ సత్యం మరియు కూటమి నాయకులు సెల్వన్ కు స్వాగతం పలికారు.

### కొత్తపేట బార్ అసోసియేషన్‌ప్రభుత్వ జూనియర్ కాలేజీలో
## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్యానందరావు

**- ప్రచారంలో పాల్గొన్న కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, ఆయన సతీమణి జేపీటీసీ సత్యవతి**

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగు దేశం, జనసేన,భాజపా ఎన్డీఏ కూటమి తరుపున నామినేషన్ వేసిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి





గెలిపించాలని కొత్తపేటలో జరిగిన ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యా నందరావు కోరారు. ఎమ్మెల్యే సత్యానందరావు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్,ఆయన సతీమణి సత్యవతి పాల్గొన్న ఈ ప్రచారం కొత్తపేట పాత రామాలయం వద్ద పట్టభద్రులను కలసి రాజశేఖర్ ను మొదటి ప్రాధాన్యత ఓట్లు గెలిపించాలి అభ్యర్థించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులను కలిసి తమ ఓట్లను కూటమి అభ్యర్థి రాజశేఖర్‌కు వేయాలని కోరారు. పట్టభద్రుల యొక్క సమస్యలు తెలిసిన వ్యక్తి పేరాబత్తుల అని సేవా అంకిత భావంతో పని చేసి రాజశేఖర్‌కు తమ ఓటు వేయాలని సత్యా నందరావు కోరారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కర రావు, పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జి,బీర ఇస్సాక్, విల్లా మారుతీ,బయ్యే రాంబాబు, కముజు శ్రీను, వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ యాప్‌లో టాప్ ఫెర్ఫార్మర్ సభ్యులకు పార్టీ జెండాలను అందజేసిన ఎమ్మెల్యే సత్యానందరావు




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ యాప్ లో టాప్ ఫెర్ఫార్మర్ గా గుర్తింపు పొందిన పలువురు కార్యకర్తలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వాడపాలెం కార్యాలయం వద్ద పార్టీ పంపిన జెండా లోగోలను అందజేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రజలకు వారధిగా నిలిచి మన టీడీపీ యాప్ ను ఉపయోగించి ప్రజలను సోషల్ మీడియా పోస్టులతో చైతన్యవంతులను చేస్తున్న కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని వారిని అభినందించడం అంటే కార్యకర్తలపై తెలుగుదేశం పార్టీకి ఉన్న ప్రాముఖ్యతకు నిదర్శనం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నుండి వచ్చిన పార్టీ జెండా చిహ్నాలను అందుకున్న వారిలో చెల్లుబోయిన శ్రీనివాస్,ఎన్ ఎస్ నాని,దిడ్ల సురేష్,కాసా సుధాకర్,ఎస్ ఆంజనేయులు, కముజు వరప్రసాద్,ఇమ్మడి నాగరాజు,వీర వెంకట సందీప్,కె శ్రీనివాసరావు, కరుటూరి రఘునాథ చౌదరి, కరుటూరి విశ్వేశ్వరి,వాతాల శ్రీనివాస్,కాకి రవిబాబు, కొప్పిశెట్టి ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి సత్తా చూపుదాం

**- జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి సత్తా చాటి పేరాబత్తుల రాజశేఖర్ ని భారీ మెజారిటీతో గెలిపిద్దామని ఎమ్మెల్సీ ఎన్నికల జనసేన అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్త బండారు శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, భాజపా నేతలు పిలుపునిచ్చారు. పివిజి కుమార్, తెలుగు దేశం భాజపా నేతలు బండారు శ్రీనివాస్ స్వగృహానికి వెళ్లి ఆయనతో సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల్లో ఉన్న అనుకూల వాతావరణాన్ని సద్వినియోగం చేసుకో వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా విశ్వనాథ్ జయంతి వేడుకలు

**- కళాతపస్వి కె.విశ్వనాథ్ స్మారక కళా,సేవ పురస్కారాలు ప్రధానం**



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కె విశ్వనాథ్ అభిమాని మచ్చ కుమార్ రాజా సారధ్యంలో రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ విద్యాసాగర్ చేతులమీదుగా కె విశ్వనాథ్ స్మారక కళా సేవా పురస్కారాలు 11 మందికి ప్రధానం చేశారు.ఈ సంద ర్భంగా సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యం చేసే లా విశ్వనాథ్ యొక్క చిత్రాలు చిత్రీకరించారని మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ యువత మంచి మార్గంలో పయనించేలా చిత్రాలను ఆయన సమాజానికి అందించిన దర్శకుడు అని ఆయన పేరు మీదుగా కళా సేవా రంగాల్లో పురస్కారాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కళా రంగంలో ఆల్ ఇండి యా రేడియో కళాకారుడు శేఖర్, వర్ధమాన సింగర్ రాజేష్, అన్నమాచార్య కీర్తనల ప్రచార కుడు కరుటూరి వెంకట శ్రీనివాస్, నటుడు సుబ్బారావు, సీనియర్ పాత్రి కేయుడు రాంబాబు, పంచాంగ సేకరణ కర్త రామం, సేవా రంగంలో మదర్ తెరిసా సేవా సమితి కిషోర్,నేను సైతం అంబటి కిషోర్,అక్షయ సేవాసమితి, డొక్కా సీతమ్మ సేవాసమితి లు ఈ అవా ర్డులను అందుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌వివి గురుస్వామి, లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్ కృష్ణ ప్రముఖ ఇంద్రజాలకుడు శ్యామ్ జాదూగర్,గుర్రాల నాగేశ్వరావు,అన్నపూర్ణ, సూర్య చంద్రరావు, తేజశ్రీ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలంలోని అల్లవరం గ్రామంలో జరుగుతున్న రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు పరిశీలించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వ్యవసాయ పథకాలకు సరైన లబ్దిదారులను గుర్తించి పథకాలు వర్తింప చేయుటకు కొత్తగా ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం తీసుకురావటం జరిగింది అన్నా రు. దీని ద్వారా పీఎం కిషన్ చెల్లింపులు, పెట్టుబడి సాయం, పంటల భీమా, ధాన్యం విక్రయాలు, వ్యవసాయ యాంత్రీకరణ పరికిరాలు పంపిణి, పంట రుణాల వడ్డీ రాయితీ మొదలగు ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. ఈ నెల 25వ తేదీ లోపు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతి రైతు అశ్రద్ధ చెయ్యకుండా తమ దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి నమోదు చేపించుకోవాలి అని అన్నారు. ఇప్పటి వరుకు జిల్లా వ్యాప్తంగ 66578 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చెయ్యటం జరిగింది అన్నారు. అల్లవరం మండలంలో ఇప్పటి వరుకు 3344 మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చెయ్యటం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎన్.వి.వి.సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి యం. శుభ గణేష్, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జి పాటి సింహాద్రి, గ్రామా వ్యవసాయ సహాయకులు సిఎహ్. వెంకట ఈశ్వర్, బి. యుగ శ్రావణి రైతులు అరిగెల తాతయ్య నాయుడు, కూనపరెడ్డి సాయిబాబు, అయినవిల్లి నాగేంద్ర కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.



## పిడిఎఫ్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

**పెద్దాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి డివి.రాఘవులును గెలిపించాలని కోరుతూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. స్థానిక కొత్తపేట, నాగమ్మ పేట, కబడ్డీ వీధి, నువ్వుల గుంట వీధి ప్రాంతాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి పిడిఎఫ్ అభ్యర్థి రాఘవులుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎన్. సూరిబాబు, కె.అప్పన్న, తాడిశెట్టి గంగ, ఎన్.నరసింహామూర్తి, గరగపాటి పెంటయ్య, డి.కృష్ణ, శ్రీనివాస్, అమృత, నమ్రత పాల్గొన్నారు.



## పచ్చిమాల బాబ్జీకి కన్నీటి వీడ్కోలు

**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** సామాజికవేత్త, అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు, ఆంధ్రశ్రీ అవార్డుల గ్రహీత పచ్చిమాల బాబ్జీకి మంగళవారం కన్నీటి వీడ్కోలు పలికారు. అమలాపురం మండలం వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్‌లోని ఆయన స్వగృహం నుంచి శ్మశాన వాటిక వరకు బాబ్జీ అంతిమ యాత్రలో బంధువులు, దళిత నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు, వన్నె చింతలపూడి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆయన భౌతికయాన్ని పలువురు నాయకులు, అభిమానులు సందర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.





## సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలి



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** జెఎన్‌టియుకెలో ఔట్ సోర్సింగ్ డ్రైవర్లను వేధింపులకు గురిచేసేలా యూనివర్శిటీ అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఇన్‌ఛార్జ్ విసి మురళీకృష్ణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ 2008లో జెఎన్‌టియుకెలో వందల సంఖ్యలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించారని తెలిపారు. వారి నియామకం సందర్భంగానే విద్యార్హతలు, నైపుణ్యతను పరిశీలించారని గమనించాలన్నారు. తాజాగా ఇచ్చిన సర్క్యులర్ డ్రైవర్స్‌ను వేధించేలా ఉందన్నారు. చాలీచాలని జీతాలతో ఏళ్ళ తరబడి సేవలు అందిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవలను ఉన్నతాధికారులు గుర్తించాలన్నారు. ఎవరైనా చిరుద్యోగులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వారి దృష్టికి తీసుకొచ్చి సరిదిద్దకుండా వారి పొట్ట మీద కొట్టడం సరి కాదన్నారు. దీనిపై ఇన్‌ఛార్జ్ విసి మురళీకృష్ణ స్పందిస్తూ కమ్యూనికేషన్ గ్యాప్‌తో జరిగిందని, తమ వల్ల డ్రైవర్స్‌కే కాదని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎవ్వరికీ అన్యాయం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి సుభాష్ పది కాలాల పాటు చల్లగా ఉండాలి

**- సుమారు 700 కిలోమీటర్లు దూరం 17 రోజులు పాదయాత్ర పూర్తి - మంత్రి వీరాభిమాని మణికంఠ**

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** సుందరపల్లి గ్రామం నుంచి తిరుమల తిరుపతికి సుమారు 700 కిలోమీటర్ల దూరం కాలి నడకన 17 రోజులు యాత్ర పాద యాత్ర చేసి ఎట్టకేలకు తిరుమల శ్రీవారు శ్రీనివాసుడు సన్నిధిలో తన అభిమాన నాయకుడు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో తిరుమలేశుని సన్నిధిలో మొక్కు చెల్లించుకుని తన సంతోషాన్ని వ్యక్తం చేసిన మణికంఠ. వివరాల్లోకి వెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలం సుందరపల్లి గ్రామానికి చెందిన రంకిరెడ్డి మణికంఠ గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం నియోజవర్గం నుంచి తన అభిమాన రాజకీయ నాయకుడు ప్రస్తుత మన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అత్యధిక మెజార్టీతో గెలవాలని తిరుమలేశుని మొక్కుకున్నాడు. అయితే న్యాయమైన కోరిక కోరుకున్న తన భక్తుని మొర ఆలకించిన తిరుమల వెంకటేశ్వర స్వామిఅ భక్తుని కోరిక మన్నించి,కరుణించి తధాస్తు అన్నారు. అంతే ఇంకేముంది రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల ద్వారా సుమారు 28 వేల ఓట్ల మెజారిటీతో వాసంశెట్టి సుభాష్ గెలుపొంది రికార్డు సృష్టించారు. తన మొక్కు కోర్కెను తీర్చిన స్వామివారి ముక్కు చెల్లించేందుకు ఫిబ్రవరి 3న మంత్రి సుభాష్ సమక్షంలో ఆంజనేయస్వామికి పూజలు చేసి సుందరపల్లి నుంచి తిరుమలకు నడక యాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర 17 రోజులపాటు సాగి ఈరోజు తిరుమల చేరుకుంది. అనుకోని రీతిగా మంత్రి సుభాష్ తిరుపతి వెళ్లడం,తన వీరాభిమాని రంకిరెడ్డి మణికంఠ,వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది. తన నడక యాత్ర ప్రారంభించిన మంత్రి సుభాష్ సమక్షంలోనే మొక్కు చెల్లించుకోవడంతో మణికంఠ ఆనందానికి అవధులు లేకుండా పోయింది. మణికంఠ పాదయాత్ర పై రాష్ట్రంలో విస్తృతమైన చర్చకు దారి తీసింది. ఇలాంటి వీరాభిమానులు కూడా ఉంటారా అంటూ అటు రామచంద్రపురం నియోజవర్గంలోనూ,ఇటు రాష్ట్రంలోనూ చర్చ జరిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మొక్కు చెల్లించుకున్న రంకిరెడ్డి మణికంఠ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాజకీయాల్లోకి రాకముందు నుంచే మంత్రి సుభాష్ మానవత్వంతో ఎంతోమంది నిరుపేదలకు, నిరుద్యోగులకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ఆర్థికంగా ఆదుకున్నారని, అలాంటి మంచి మనసున్న మనిషి అధికారంలో ఉంటే లక్షలాది మందికి సహాయపడతారని దేవునికి మొక్కుకున్నట్టు తెలిపారు. నా కోరిక ప్రకారం మంత్రి సుభాష్ ఊహించిన దానికంటే కష్టంలో ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలతో సంబంధం లేకుండా ఆపన్నులకు సహాయం చేస్తూ ముందుకు వెళుతున్నారని ఆనంద వ్యక్తం చేశారు. మంత్రి సుభాష్ అభిమానిగా ఉండడం తన అదృష్టమని మణికంఠ పేర్కొన్నారు. తనపై ఇంతటి అభిమానం చూపించిన మణికంఠను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు.



## రాఘవులును గెలిపించాలని ప్రచారం



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దిడ్ల వీరరాఘవులును గెలిపించాలని కోరుతూ సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యాన మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనాతవరం పంచాయతీ పరిధిలో పలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి రాఘవులుకు మొదటి ప్రధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న రాఘవులు శాసన మండలిలో స్కీమ్ వర్కర్ల సమస్యలపై గళం విప్పి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాడే రాఘవులుకు పట్టభద్రులు ఉద్యోగ, ఉపాధ్యాయ, స్కీమ్ వర్కర్ల పార్టీలకు అతీతంగా మొదటి ప్రధాన్యతా ఓటు వేసి రాఘవులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నేరేడుమిల్లి అబ్బులు, దొమ్మేటి వీర్రాఘవులు, ఎం.శ్రీను, ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.


## ప్రత్తిపాడులో ఎన్‌డిఏ కూటమి నేతల విస్తృత ప్రచారం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ధర్మవరం, బవురువాక, ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని 1,18, 20వ వార్డుల్లోనూ, శంఖవరం మండలం శంఖవరం గ్రామంలోనూ, రౌతులపూడి మండలం శృంగవరం, బంగారయ్యపేట గ్రామాల్లోనూ ఎన్.డి.ఏ. కూటమి పార్టీల ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని బుధవారం విస్తృతంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఎమ్మెల్సీ ఓటర్లకు ఎన్నికల ప్రచార కరపత్రాలను పంచారు. ఓటర్లను నేరుగా కలసి ఓట్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లోని ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల ఇంటికి వెళ్లికూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ, కార్యక్రమాలను ప్రతీ ఎమ్మెల్సీ ఓటరుకూ వివరించి, కూటమి అభ్యర్థిని గెలిపించాలని, ఎన్.డి.ఏ. ప్రభు త్వం మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి మరింత బలాన్ని చేకూర్చ వలసిందిగా కోరారు. ఎన్డీఏ కూట మి తరపున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఈ నియోజకవర్గం ఎన్నికల ప్రత్యేక పరిశీలకులుగా గంటా నూకరాజు హాజరైన ఈ పైరచార కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు మెట్ల రమణబాబు మాట్లాడుతూ గత వైఎస్ ప్రభుత్వంలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీ నోటిఫికేషన్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు సమయానికి జీతాలు, వారు వృత్తికి తగిన గౌరవం, గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరూ అభివృద్ధికి ఓటేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ జువ్విన తిరుపతిరావు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పర్వత సురేష్, నియోజవర్గ బిజెపి కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు, ఏలేశ్వరం ఎంపీపీ. గొల్లపల్లి నరసింహం (బుజ్జి), ఉత్తరకంచి సర్పంచ్ మంతిన వెంకట రమణ, ప్రత్తిపాడు ఏఎంసీ మాజీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, శంఖవరం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తలపంటి అప్పారావు (బుజ్జి), శమండల తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఓలేటి లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వర రావు, శంఖవరం ఉప సర్పంచ్ చింతమనీడి కుమార్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డైరెక్టర్ వెలుగుల కొండలరావు, మాజీ సర్పంచ్ మూరా వరప్రసాద్, మాజీ ఎంపిటిసి చిలకమర్తి వీరభద్రం. తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంకు మాజీ డైరెక్టర్ బి.జె.పి.లో చేరిక

**- గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి : యు.వెంకటేశ్వరరావు**



**కొత్తపేట / ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు యు.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉమాకమండలేశ్వర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్,గ్రామ సీనియర్ రాజకీయ నాయకులు నరుకుల వీరభద్రం భారతీయ జనతా పార్టీలో చేరారు. ర్యాలీ గ్రామంలో బుధవారం నిర్వహించిన బిజెపి సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, గుంటూరు జిల్లా ఇన్చార్జ్ తవనంపూడి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆయన సమక్షంలో నరుకుల వీరభద్రం భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం రామకృష్ణారెడ్డి బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రపదంలో నిరుపేందుకు చేస్తున్న కృషిపై విశ్వాసంతో,భారతీయ జనతా పార్టీ పట్ల మక్కువతో తనకు తానుగా ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరానని అన్నారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారత్‌ను విశ్వ గురుస్థానంలో నిలబెట్టారని, శత్రుదేశాల దేశాల ప్రజలు సైతం మోడీ లాంటి నాయకుడు కావాలని కోరుకుంటున్నారని, ఇటీవల జరిగిన ఢిల్లీ ఎన్నికలలో సైతం ప్రజలు మోడీ పాలనపై మక్కువతో రాజధాని ఢిల్లీ పీఠం గెలిపించి ఇచ్చారని, దేశంలో అన్ని రంగాల్లో అన్ని తరగతుల ప్రజలకు అద్భుతమైన పాలన అందిస్తున్న ఘనత మోడీదని అన్నారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి బీజేపీని బలోపేతం చేయాలని,పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు బలంగా కృషి చేయాలని, బూత్ స్థాయి నుంచి మరింత మందిని పార్టీలోకి ఆహ్వానించాలని తెలిపారు, దశాబ్దాలుగా పేరుకున్న దేశ సమస్యలను, ప్రజలు కోరుకుంటున్న సంస్కరణలు మోడీ నెరవేర్చారని,మోడీ నాయకత్వంలో ప్రజలంతా కమల వికాసం కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాడాల సుబ్రహ్మణ్యం (పండు), మండల మాజీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, నీటి సంఘం డైరెక్టర్ వానపల్లి శేషగిరిరావు, సీనియర్ నాయకులు పిటకా సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు మద్దూరి నిర్మల్ కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యాబోధనకే శిక్షణ

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** సామర్లకోట స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, మండలంలోని ఉండూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు శిక్షణా తరగ తులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఎంఇ ఒలు వై.శివ రామకృష్ణయ్య, పి.పుల్లయ్య, ఎంపిడిఒ కె.హిమమహేశ్వరి, సిడిపిఓ జి.ఉష పాల్గొని మాట్లా డారు. ప్రాథమిక, సెకండరీ విద్యలో పునాది అభ్యసన స్థాయిలను మెరుగుపరిచేందుకు 'సపోర్టింగ్ ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్'(సాల్ట్) శిక్షణను అంగన్ వాడీలకు ఇస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట ఆధారిత అభ్యసన, పిల్లల అభ్య సనలో తల్లిదండ్రులు, కమ్యూనిటీ భాగ్య స్వామ్యం, సమ్మిళిత విధానాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తీసు కోవలసిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్య క్రమంలో హెచ్‌ఎంలు తోటకూర సాయి రామకృష్ణ, కుర్మారావు పాల్గొన్నారు. పెద్దాపురం స్థానిక సత్తమ్మ కాలనీలోని సాగర్ మున్సిపల్ హైస్కూల్లో అంగన్ వాడీలకు శిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం సిడిపిఓ జి.ఉష, ఎంఇఒలు ఇ.ప్రభాకరశర్మ, విఆర్‌కె.చౌదరి అధ్యక్షతన జరిగింది. మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, ఎంపిడిఒ శ్రీలలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ శిక్షణా తరగతులను అంగన్‌వాడీలు సద్వి నియోగం చేసుకోవాలన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు జి.రాజు, శివశంకర్, అనిల్‌కుమార్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఎం.ఉమాదేవి, టివి. రమణమ్మ, కె.చంద్రకళ, సిహెచ్ వెంకటలక్ష్మి పాల్గొన్నారు. గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలు జడ్‌పి ఉన్నత పాఠవాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం దూళిపూడి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు. తాళ్లరేవు మండలంలోని తాళ్ళరేవు, చొల్లంగి జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయి.

## పేరాబత్తులను అధిక మెజార్టీతో గెలిపిద్దాం

**- మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పిలుపు**

**- పలు ప్రాంతాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం ని అధిక మెజార్టీతో గెలుపించాలని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని తిలక్ రోడ్డు, జేఎన్ రోడ్డు, ఏవీ అప్పారావు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఆయన 11వ డివిజన్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్ తదితరులతో కలిసి పేరాబత్తుల రాజశేఖరానికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని గ్రాడ్యుయేట్లను కలుసుకుని వారికి కరపత్రాలు, నమూనా బ్యాలెట్ పేపర్లు అందచేసి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన విజయానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే తమకు న్యాయం జరుగుతుందని పట్టభద్రులు ఆలోచన చేస్తున్నారన్నారు. నిరుద్యోగులు, పట్టభద్రులకు ఇచ్చిన అన్ని హామీలను నేరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందుకే పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదుట 1 నెంబర్ వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని గ్రాడ్యుయేట్లను మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కోరారు. ఆయన వెంట స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి భాస్కర్ స్కూల్ యాజమాన్యం ఆర్థిక సహాయం

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు మండలం గొర్లగూడెం గ్రామానికి చెందిన మడకం రాంమూర్తి ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోవడం జరిగింది. ఆకస్మాతుగా జరిగిన ఈ సంఘటనతో భాదిత కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఏమి చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న చింతూరు నందు గల శ్రీ భాస్కర విద్యా నికేతన్ స్కూల్ కరాస్పా%శీ%డెంట్ వేణు గోపాల్ రావు ఆధ్వర్యంలో వేణు గోపాలరావు భాధిత కుటుంబ యజమాని రామ్మూర్తి కి ఇరవై తొమ్మిది వేల రూపాయలు నగదును, బియ్యం 25 కేజీలు, దుప్పట్లు, బట్టలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ భాస్కర విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ టిజీ సుధాకర్, ఏసీవో త్రివీణ, ముచ్చిక నరేష్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమం పాల్గొన్న శాసనసభ్యులు డా"చదలవాడ



**నరసరావుపేట, విశ్వం వాయిస్ న్యూస్:** నరసరావుపేట పట్టణంలో 16వ వార్డు నందు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బారాయగుప్తా మరియు ఛత్రపతి శివాజీ విగ్రహ కమిటీ సభ్యులు టీడీపీ కూటమి నేతలు పాల్గొన్నారు



# డీఎస్సీ కంటే ముందుగానే జీవో నెంబర్ 3, చట్టబద్ధత ప్రకటన చెయ్యాలి

### గిరిజన సంఘం




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదివాసీ నిరుద్యోగులకు ఎన్నికల హామీ జీవో నెంబర్ 3 పునరుద్ధరణ హామీని డీఎస్సీ ప్రకటన కంటే ముందు అమలు చేపట్టి డీఎస్సీ ప్రకటన చెయ్యాలని జీవో నెంబర్ 3 అమలు ద్వారానే ఆదివాసి నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్ అన్నారు. బుధవారం నాడు చింతూరు మండల స్థాయి ఆదివాసి గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మెగా డీఎస్సీ మార్చి నెలలో ప్రకటించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని ప్రకటన చేస్తున్నారు కానీ ఏజెన్సీ ప్రాంతంలో అరకు కేంద్రంగా ఆదివాసీలకు జీవో నెంబర్ 3 పునరుద్ధరిస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నీటి మీద రాతల ప్రకటనలకు మాత్రమే పరిమితమైందన్నారు, డీఎస్సీ కంటే ముందుగానే జీవో నెంబర్ 3పై అసెంబ్లీ తీర్మానం చేసి ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ముఖ్యమంత్రి ప్రకటనలు ఎన్నికల సందర్భంగా మాత్రమే నిరుద్యో గులను ఆశలు కల్పిస్తూ అధికారంలో కొనసాగే ప్రయత్నాల్లో కని పిస్తున్నాయి తప్ప నిరుద్యోగులు ప్రజలు కోరికల మేరకు పాలన జరిగినట్లు కనిపించడం లేదని ఏజెన్సీ ప్రాంతంలోని చట్టాల అమలుకు పటిష్టమై నటువంటి చర్యలు చేపట్టాలని 1/70 చట్టం అమలుపై అసెంబ్లీలో ప్రకటన చేసి ఆదివాసీలకు భరోసాన్ని వలసినటువంటి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చట్టాలను తుంగలోకి తొక్కుతుందని జల వనరులను, ఖనిజ సంపదను, దోచుకోవటానికి విచ్చల విడిగా కార్పొరేట్ సంస్థలకు అవకాశాలు కల్పిస్తూ షెడ్యూల్ ఏరియా ఆదివాసి చట్టాలను తూట్లు పొడుస్తున్న టువంటి చర్యలను నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి నిరుద్యోగులు పోరాటం చేస్తున్న జీవో నెంబర్ 3 ను అసెంబ్లీలో తీర్మానం చేసి ఆదివాసులకు న్యాయం చేయా లని ఈ సందర్భంగా అన్నారు ఈ సమావేశంలో పోడియం లక్ష్మణ్, కారం మనో జ్ కట్టం సింగయ్య, సాదుల వెంకయ్య, కట్టం కాంతారావు, రామారావు, పాల్గొన్నారు

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహణ







**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ యస్ దినేష్ కుమార్ ఆదేశానుసారం బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం తెలిపారు. చింతూరు ఐ టి డి ఎ కార్యా లయం, చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి, తహసీల్దార్ కార్యాలయం, యం పి డి ఓ కార్యాలయం సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు శాఖ ,కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారన్నారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు మరియు స్థానిక ప్రభుత్వ అధికారులు సామాన్య ప్రజానికం స్వచ్ఛం దంగా వచ్చి రక్తదానం చేసారన్నారు. ఈ కార్యక్రమం లో 18 యూనిట్ల రక్తం సేకరించినట్లు తెలియజేసారు.

ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ యస్ చిరంజీవి బాబు, యం. పి. డి. ఒ, పి. జి. రామకృష్ణ, జిల్లా ఉప వైద్యశాఖాధికారి పి. పుల్లయ్య, చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి సూప రిండెంట్ యం. వి. కోటి రెడ్డి, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ స్పందన,ఎ యస్ డి యస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు యు. గాంధీ బాబు, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ రాష్ట్ర సభ్యులు బి. నాగరాజు, వైస్ ఛైర్మెన్ యస్. గంగరాజు, ప్రధాన కార్యదర్శి జి. గౌరీశంకర్ రావు. కోశాధికారి పి సూర్యా రావు. చింతూరు రెడ్ క్రాస్ మెంబెర్స్ నూనె రమేష్, చెదలవాడ కృపాకర్, యన్ ఎస్ యస్ ఆఫీసర్ జి. సాయికుమార్ తదితర కళాశాల అధ్యాపక అధ్యా పకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# 24న మండల స్థాయి ప్రతిభా పోటీలు

- విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకు
- విద్యార్థులను ప్రోత్సహించి పాల్గొనేలా చేయాలని పిలుపు
- హెూలీ స్పిరిట్ వ్యవస్థాపక అధ్యక్షులు జాన్సన్



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 24న ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నట్లు హెూలీ స్పిరిట్ వ్యవస్థాపక అధ్యక్షులు జాన్సన్ అన్నారు. ఆ సంస్థ కార్యదర్శి దారా రవి , సీనియర్ సభ్యులు వసంతాల శివకుమార్ ఆధ్వర్యంలో ప్రతిభా పోటీలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను నందిగామ, సీతాపురం, గౌరీదే విపేట, నెల్లిపాక, పినపల్లి, కన్నాయిగూడెం జడ్పీ పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు, కొత్తూరునారాయణపురం, నల్లకుంట ఆశ్రమ పాఠశాలకు, ఎటపాక కేజీబీవి ప్రధానాచార్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ 1985 సంవత్సరం ప్రారంభించి గత నలభై ఏళ్లుగా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రత్యేకంగా విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు పెడుతున్నట్లు చెప్పారు. సునామీ లాంటి విపత్తులు సంభవించినప్పుడు విరాళాలు సేకరించి సిఎం సహాయ నిధికి పంపామన్నారు. డివిజన్ పరిధిలో అగ్నిప్రమాదాలు, పేదలకు దుస్తులు, మెడికల్ క్యాంపులు, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటడం వంటివి నిర్వహించామన్నారు . పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు ప్రశంస పత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయి పోటీలకు విద్యార్థులను ప్రోత్సహించి తీసుకు రావాలని ప్రధానోపాధ్యాయులును కోరారు. సీనియర్, జూనియర్ విభాగాల్లో వ్యాసరచన, పాటలు, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యుడు ములకలపల్లి రమేష్, ములకలపల్లి ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

టి. బి కంట్రోలర్ సూపర్వైజర్ ఆర్.రామాంజనేయులు




**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో, కోతులు గుట్ట ఏపీ ఆర్ స్కూల్లో జరిగిన క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమంలో క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని టీ బీ కంట్రోల్ సూపర్ వైజర్ ఆర్. రామాంజనేయులు తెలిపారు. బుధవారం నాడు కూనవరం మండలం కోతులగుట్ట ఏపీ ఆర్ బాలి కల కళాశాల యందు క్షయ వ్యాధి పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాల మించి దగ్గు జ్వరం,ఆకలి మందగించడం బరువు తగ్గిపోవడం దగ్గినప్పుడు తెమడ పడడం ఇలాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య సిబ్బందికి తెలియ జేయాలని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్నవారికి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాలలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగు తుందని తెలిపారు. ఈ వ్యాధి పూర్తిగా నయం అయ్యేందుకు మందులు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్నాయని తెలిపారు. ఈ వ్యాధి తో బాధ పడే వారు మందు లతో పాటు మంచి ఆహారం తీసుకుంటే ఈ వ్యాధి పూర్తిగా తగ్గిపోతుందన్నారు.

ఈ కార్యక్రమంలో టీ బీ కంట్రోల్ ల్యాబ్ టెక్నీషియన్ సిహెచ్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# గుండాల కాలనీలో శ్రీ అష్టలక్ష్మి యాగం విస్తృత ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి

**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు నిర్వహించే శ్రీ అష్టలక్ష్మి యాగం కార్యక్రమం నిమిత్తం ప్రచారంలో భాగంగా బుధవారం అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక చార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ ఆచార్యులు స్వామీజీ గుండాల కాలనీలో స్థానిక సెంటర్ లో గల ఆంజనేయ స్వామి గుడి ప్రాంగణంలో స్థానికులతో, లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో పాల్గొని శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని, స్థానికులకు సూచించారు. అంతేకాకుండా మహిళల కోసం నిర్వహించే సుమంగళి యాగం, కుంకుమార్చన, పిల్లల కోసం హయగ్రీవ యాగం, అనంతరం వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక ఆచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, గుండి రాము, ఉప సర్పంచ్ తోట శశికుమార్, గాదె మాధవరెడ్డి , నక్క




భాస్కరరావు ( రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ) , ముదునూరి జగన్నాథ రాజ్, రాసాల నరసింహారావు, ఎడ్ల సత్యనారాయణ , గంపల హరినాథ్, రాసాల రాంబాబు, ఏసుపాక వెంకటేశ్వర్లు, ఎర్రగొర్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్కకాటుకు ఉచితవైద్యం

- స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష్

**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామాలలో వీధికుక్కల బెడద ఎక్కువయ్యిందని, ఇటీవలే నెల్లిపాకలో ఒకే రోజు 9 మందిని పిచ్చి కుక్క కాటు వేయడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలానే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతూరు డివిజన్ లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, వైద్యశాలల్లో కూడా కుక్కకాటుకు వైద్యం ఎఆర్వి ఇంజక్షన్ అంద ుబాటులో ఉందని, అలానే నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా ఇంజక్షన్ అందుబాటులో ఉందని, వైద్యం పూర్తిగా ఉచితంగా అందిస్తారని, కావున మండల ప్రజలు ఆందోళన చెందకుండా వినియోగించుకోవలసిందిగా వైద్యాధికారి డా ప్రత్యూష్ తెలియజేశారు.



# ప్రశాంతంగా ఎం ఎల్ సి ఎన్నికలు నిర్వహించండి

డి ఆర్ ఓ.కె. పద్మలత

**పాడేరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని డి.ఆర్.ఓ. కె. పద్మలత పేర్కొన్నారు.

ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం. ఎల్.సి. ఎన్నికలపై పి. ఓలకు, ఎపి ఓలకు పోలింగ్ నిర్వహణపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా అమలు



చేయాలని చెప్పారు. పారదర్శకంగా పోలింగ్ నిర్వహించాలని చెప్పారు. బ్యాలెట్ బాక్సులు నిర్వహణ, సీలు వేయడం, బాలెట్ పత్రాలు వినియోగంపై అవగాహన కల్పించారు. డిస్ట్రిబూషన్ కేంద్రం నుండి సేకరించిన పోలింగ్ సామగ్రి సక్రమంగా ఉన్నవి లేనివి ముందుగానే సరిచూసుకోవాలని చెప్పారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి లోకేష్, మాస్టర్ ట్రైనర్ చెల్లయ్య, సూపరిండెంట్ సి. హెచ్. తిరుమల రావు, పి ఓలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ములియాపూట్టు గ్రామానికి చెందిన యువకుడు మృతి



తండ్రి అనుమానం...

**అరకులోయ. విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి జిల్లా హుకుంపేట మండలం పాటిమామిడి కల్వర్ట్ వద్ద ములియాపూట్టు కి చెందిన పాడి. శ్రీకాంత్ (28) మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. స్నేహితులతో కలిసి మంగళవారం బయటకు వెళ్లిన శ్రీకాంత్ తెల్లవారేసరికి శవమై కనిపిం చడంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే తన కుమారుడిని ఎవరో చంపేశారని అనుమానం వ్యక్తం చేస్తూ శ్రీకాంత్ తండ్రి చంటిబాబు హుకుంపేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. పోలీసులు ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నారు.



### కలెక్టర్ పి.ప్రశాంతిని
## మర్యాదపూర్వకంగా కలసిన పెందుర్తి అభిరామ్

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో- ర్డినేటర్ (మినిస్టర్) పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ మర్యాద పూర్వకంగా కలిసారు.రాజానగరం నియోజకవర్గంలోని పలు సమస్యలపై కలెక్టరు తో చర్చించారు.

### శివరాత్రి ఏర్పాట్లకు సంబంధించి ఎన్ డి ఏ నాయకులతో చర్చించిన
## రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని మండల ఆఫీసులో శివరాత్రి సందర్భంగా పట్టిసీమలో ఏర్పాట్లకు సంబంధించి కమిటీలు గురించి సీతానగరం మండలంలోని ఎన్డీఏ కూటమి నాయకులతో రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ %ఊ% రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ ,రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం నియోజవర్గ శాసనసభ్యులైన బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజవర్గ బిజెపి ఇన్చార్జి నీరుకొండ వీరన్న చౌదరి చర్చించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### యువత బంగారు భవిష్యత్తు కోసం
## కూటమి అభ్యర్థిని గెలిపించండి
### - ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కాశి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు మద్దతుగా బుధవారం ఉదయం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆధ్వర్యంలో ఆదిత్య, శ్రీ చైతన్య, నారాయణ, షిరిడీసాయి, శశి కాలేజీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులు, పట్టభద్రులతో ఆయన మాట్లాడుతూ జగన్ ఆర్థిక విధ్వంసంతో అన్ని విధాల వెనుకబడిన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు. యువతకు అపారమైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చంద్రబాబు కృషి చేస్తారని తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం ను గెలిపించి శాసనమండలికి పంపించడం ద్వారా కూటమి ప్రభుత్వం మరింత శక్తివంతంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతుందని తెలిపారు. కరపత్రాలు పంచుతూ ప్రభుత్వములు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బత్తుల రవికిరణ్, చాపల చినరాజు, మదీనా సాహెబ్ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు పంపిణీ చేయాలి



- కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి
- ఆదివాసి జేఏసీ డిమాండ్

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి అని ఆదివాసి జె ఏ సీ నాయకులు తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. శేఖర్ మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం,దేవి పట్నం మండల పరిధిలోని దివ్యాంగులను మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం ఆధ్వ ర్యంలో గుర్తించడం జరిగిందన్నారు.అయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వికలత్వ పెన్షన్ పొందుతున్న వారికి సదరం పున పరిశీలన శిబిరానికి రంప చోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి సుమారు 60 మందికి తీసుకొచ్చా మన్నారు. ఇలాంటి దివ్యాంగులందరి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉచితంగా దివ్యాంగులకు పరికరాలను పంపిణీ చేయాలన్నారు. అలాగే సదరం సర్టిఫికెట్లు పెట్టుకొనుటకు స్లాట్ బుక్ చేసుకొనుటకు సైటు ఓపెన్ చేయాలన్నారు.అలాగే కొత్త పెన్షన్లు అప్లై చేసుకొనుటకు సైట్ ఓపెన్ చేయా లన్నారు. నూతన దంపతులు కొత్త రేషన్ కార్డులకు పెట్టుకొనుటకు సైట్ ఓపెన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్స్ యలగాడ నాగేశ్వరావు, కారం రామన్న దొర, బండారు వీరబాబు, తుర్రం శ్రీను వాసు దొర తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం-పల్ల
### -రెండు పార్టీల విలీనసభను జయప్రదం చేయండి



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఈనెల 23న విజయవాడలో జరగబోవు రెండు న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పల్ల వెంకట నాయుడు అన్నారు. బుధవారం కోరుకొండ రాఘవ నగర్ లో రెండు పార్టీల విలీన సభ గోడ పత్రికను పల్ల ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా పల్ల మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి సర్కార్ విప్లవ కమ్యూనిస్టు పార్టీలపై పాశిష్ట ధోరణితో యుద్ధం చేస్తున్నాయని, ప్రభుత్వాలు ఆదివాసులపై జరుగుతున్న యుద్ధాలు హేయమైనవన్నారు. మోడీ, షా ప్రజావ్యతిరేక విధా నాలనపై భారతదేశ విప్లవకారులంతా ఐక్యంగా ఉద్యమాల్లో పాల్గొనవలసిన అవసరం ఎంతైనా ఉందని,గత పది సంవత్సరాల క్రితం రెండుగా చీలిపోయిన న్యూడెమోక్రసీ పార్టీలు,ఈనెల 23న ఆదివారం ఉదయం పది గంటలకు విజయవాడ MB భవన్ లో ఏకంగా ఉన్నాయని,ఈ సభకు కేంద్ర న్యూ డెమోక్రసీ నాయకులు, రాష్ట్ర న్యూ డెమోక్రసీ నాయకులు రానున్నారన్నారు.

ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, కార్మిక వర్గాలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి డివిజన్ నాయకులు జగన్నాథం, నాగన్న,దాసరి శ్రీను,దాసరి వెంకన్న, రమేష్, పోతురాజు, అబ్రహం, రవి,తదితరులు పాల్గొన్నారు.

## 21 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల, విశ్వం వాయిస్ న్యూస్:** గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీని వాసరావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాల నియోజక వర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధ పడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని, ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 21 మంది లబ్ధిదారులకు రూ.21,07,128 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ళ పట్టణంలోని కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### అబాకస్ చేతివ్రాత గ్లోబల్ చాంపియన్షిప్
## విజేతలకు ట్రోఫీ ప్రదానం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ఏడాది డిసెంబర్ 14న జరిగిన గ్లోబల్ లెవెల్ కాంపిటీషన్ అబాకాస్ వేదం గణితం చేతివ్రాత చాంపియన్షిప్ లో ప్రతిభ చూపిన విద్యార్థులకు హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ట్రోఫీని అందచేశారు.రాజమండ్రి మోరంపూడి ఆదిత్య తక్ష స్కూలులో సెకండ్ క్లాస్ చదువుతున్న గాదం దేవి తన్వి,యూకేజీ చదువుతున్న గాదం లేఖ్య దేవి, గాదం జోషిత్ రామ్ ఈ చాంపియన్షిప్ లో విజయం సాధించారు.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్. ఇ.వి.నరసింహారెడ్డి, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ వి.బాలకృష్ణారెడ్డి, గౌరవ అతిథి తెలంగాణ సమగ్ర శిక్షణ జాయింట్ డైరెక్టర్ బి.వెంకట నరసింహ చేతుల మీదుగా ట్రోఫీని అందచేశారు. ఈ సందర్భంగా ఆదిత్య తక్ష స్కూల్ డైరెక్టర్ నల్లమిల్లి శృతిరెడ్డి మాట్లా డుతూ తమ స్కూలు విద్యార్థులకు ఛాంపియన్షిప్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.అబాకస్ అనేది పిల్లల అంకగణితం,తార్కిక సామర్థ్యాలను శక్తివంతం చేయడానికి ఒక ప్రత్యేక కార్యక్రమమని అన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచి స్థానానికి వారిని ఇది సిద్ధం చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

### సివిల్ సప్లైస్ కాంట్రాక్టు ఉద్యోగులకు
## అన్యాయం చేసిన కూటమి ప్రభుత్వం
### అర్హత లేనివారిని నియమించి రైతులకు అన్యాయం చేస్తున్న చంద్రబాబు పవన్ కల్యాణ్ స్పందించాలి - ఎమ్మెల్సీ అభ్యర్థి జి.వి.సుందర్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వం నియమించిన ఎపి సివిల్ సప్లైస్ కాంట్రాక్టు ఉద్యోగులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలగించి అర్హత లేని వారిని నియమించిందని దానివల్ల రైతులకు నష్టం జరుగుతోందని ఉమ్మడి గోదావరిజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జి.వి.సుందర్ విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిగ్రీ చదివిన వారిని నాడు జగన్ ప్రభుత్వం నియమిస్తే చంద్రబాబు ప్రభుత్వం మాత్రం విద్యా క్వాలిఫికేషన్ లేని టీడీపీ అనుకులంగా ఉన్న వారిని నియమించిందని మండిపడ్డారు. దీనివల్ల ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు నష్టం జరిగిందని పామర్రు సంఘటనను ఉదహరించారు.ఎన్నికల ముందు ఈ కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీని చంద్రబాబు తుంగలో తొక్కారని విమర్శించారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దీనిపై స్పందించి వారికి న్యాయం చేయాలని సుందర్ కోరారు.ఎపి.సివిల్ సప్లైస్ కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తమను తిరిగి నియమించాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల పట్ల వైద్యుల నిర్లక్ష్యం విడనాడాలి





- రోగులకు సకాలంలో వైద్యం అందక నరకం చూస్తున్నారు
- హ్యూమన్ రైట్స్ నాయకురాలు ఖండవల్లి లక్ష్మి ఆందోళన
- వైద్యం అందించేందుకు సిద్ధమైన వైద్య సిబ్బంది

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సకాలంలో వైద్యం అందక రోగులు నరకయాతన పడుతున్నారు అని హ్యూమన్ రైట్స్ నాయకురాలు ఖండవల్లి లక్ష్మి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల పట్ల డాక్టర్ల నిర్లక్ష్యంతో వైద్యం అందక రోగులు నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితులు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదుర్కుం టున్నారు. వివరాలకి వెళ్తే రాజానగరం మండలం నందరాడ గ్రామానికి చెందిన వెంకటరమణకు మంగళ వారం ఫిట్స్ వచ్చి రోడ్డు ప్రమాదానికి గురై కాలుకు గాయం అయ్యింది.బంధువులు వైద్యం నిమిత్తం హుటా హుటిన రాజమండ్రి జిల్లా ప్రభుత్వాసుపత్రి కి తరలించారు. కాలు విరిగి రక్తపు గాయాలతో ఉన్న వెంకటరమణను పరీక్షించిన డాక్టర్లు మరో రెండు రోజుల తర్వాత ఆసుపత్రికి తీసుకురావాలని బంధువులకు తెలియజే యడంతో వారు ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ నాయకుల ఖండవల్లి లక్ష్మి కి సమాచారం అందించి ఫిర్యాదు చేయగా ఆవిడ రంగంలోకి దిగి డాక్టర్లతో మాట్లాడారు. డాక్టర్ల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ హాస్పిటల్లో ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో డాక్టర్లు పేషెంట్ వెంకటరమణకు వార్డులో చేర్చి వైద్యం అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ రైట్స్ నాయకురాలు ఖండవల్లి లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు.రోగులకు సకాలంలో వైద్యం అందించాల్సిన అవసరం ఉన్నప్పటికీ డాక్టర్ల నిర్లక్ష్య వైఖరితో రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్, ఎక్రే తదితర సౌకర్యాలు ఉన్నప్పటికీ బయట స్కానింగ్ సెంటర్లకు పంపించి రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ లు ప్రభుత్వ ఆసుపత్రులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ వాటిని ప్రజలకు అందించడం లేదని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్థానిక ఈఎస్ఐ హాస్పిటల్ తనిఖీ చేసి ఆసుపత్రిలో నిర్లక్ష్యం వహించి డ్యూటీలకు హాజరు కాని డాక్టర్లను సస్పెండ్ చేశారని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. నాగ మణికంఠ, ఎం, చిన్ననూకరాజు తదితరులు పాల్గొన్నారు.

### జడ్పీ మాజీ చైర్మన్ బాపిరాజు జన్మదినోత్సవ సందర్భంగా
## నల్లజర్ల ప్రభుత్వాసుపత్రికి ఇన్సులిన్ సిరంజీలు అందజేసిన టీడీపీ నేత "సత్తిపండు"!



**నల్లజర్ల, విశ్వం వాయిస్ న్యూస్:** తమ తమ నేతల జన్మదినోత్సవాలను పురస్కరించుకుని వారి అనుచరులు, అభిమానులు పలు రకాల ప్రజా హిత కార్యక్రమాలు చేస్తుంటారు. అయితే, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు జన్మది నోత్సవ సందర్భంగా బాపిరాజు ప్రధాన అనుచరులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరి సత్యనారాయణ (సత్తిపండు) నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి కోసం నిర్వహించిన కార్యక్రమం అందరి మన్ననలు అందుకుంది. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసర మైన ఇన్సులిన్ సిరంజీలను అందించడం ద్వారా ఆయన తమ ప్రత్యేకత చాటు కున్నారు. దాదాపు 5 వేల రూపాయల వ్యయంతో 10 ఇన్సులిన్ సిరం జీ బాక్స్ లను ఆసుపత్రి అదనపు వైద్యాధికారి డాక్టర్ మహ్మద్ సిరాజ్ ఉద్దీన్ కి టీడీపీ నేత సత్తిపండు తమ పార్టీ నాయకులతో కలిసి అంద జేశారు. సాధారణంగా నల్లజర్ల మండలంలో కుక్కకాటు, కోతికాటుకు గురయ్యే వారు అమితంగా వుంటారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు సత్తిపండు ఆదర్శంగా ప్రత్యేక రోజులు, సందర్భాల్లో ప్రజా వైద్యాలయమైన ప్రభుత్వాసుపత్రికి అవసరమైన వాటిని దాతృత్వంతో అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ పిలుపునిచ్చారు.

## నేటి కాలంలో విప్లవకార్ల ఐక్యత అత్యంత ఆవశ్యకం
### దోపిడి,పీడనల నుండి విముక్తి కావాలంటే దేశ ప్రజలకు విప్లవాలే శరణ్యం
### సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ పోస్టర్ ఆవిష్కరణలో వక్తల పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ 2013లో నిర్మాణ సమస్యల కారణంగా రెండుగా చీలిపోయింది. ఆనాడు చీలిపోయిన రెండు పార్టీలు నేడు తిరిగి పునరేకీకరణ జరిగి ఐక్యమవుతున్నాయి. ఈనెల 23న విజయ వాడలో మాకినేని బసవపు పున్నయ్య భవన్ లో విలీన సభ జరుగుతుంది. ఈ సభ కోసం ముద్రించిన పోస్టర్లను, ఆర్యాపురం పుల్లల అడితి సెంటర్ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి కే జోజి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ (ఎమ్ -ఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పల్ల వెంకట నాయుడు,జెనిపల్లి సత్తిబాబు మాట్లాడుతూ ఎన్డీఏ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై పన్నుల భారం, ధరలభారం మోపుతూ అంబానీ, ఆదానీ లాంటి పెద్ద పెట్టుబడిదారులకు రాయితీలు కల్పిస్తూ,దేశాన్ని లూటీ చేయడానికి అవకాశాలు కల్పిస్తుందని, ప్రజలను మౌలిక సమస్యల నుండి పక్కదారి పట్టించడానికి మతవిద్వేషాలు రెచ్చగొడుతుందని విమర్శించారు. ఉత్తర భారత దేశంలో,ఈశాన్య భారతదేశంలో మత కలహాలు సృష్టిస్తున్నారని విమర్శించారు.మణిపూర్ అందుకు తాజా ఉదాహరణని ఎత్తిచూపారు. కాంగ్రెస్ కంటే దారుణంగా బిజెపి కాలంలో దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది అని, రూపాయి విలువ మరింత దిగజారి, ద్రవియోల్బణం పెరిగి, ధనవంతులు మరింత ధనవంతులు గాను, పేదల మరింత పేదలకు దిగజారారని విమర్శించారు. ఇలాంటి పాసిస్ట్ పాలన లో దేశ ప్రజలకు విప్లవకారుల ఐక్యత అత్యంత ఆవశ్యకమైన, దేశ ప్రజలు తాముపై సాగుతున్న దోపిడి, పీడనల నుండి విముక్తి కావాలంటే విప్లవాలే శరణ్యమనివెంకట నాయుడు అన్నారు.ఈనెల 23న విజయవాడలో జరుగు విలీన సభను విప్లవ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు డి శ్రీనివాసరావు, కాకుల వెంకటేశ్వర్లు,గ్యాస్ యూనియన్ నాయకులు శివ ఎం అప్పారావు, ఆటో శ్రీను, ఆలీ, కమలాకర్ అడతి యూనియన్ నాయకులు ముసలయ్య, సుబ్బా రావు, లక్ష్మీనారాయణ, శీను తదితరులు పాల్గొన్నారు.

# మత స్వేచ్ఛ క్షీణిస్తోంది

**మైనారిటీలపై పెరుగుతున్న దాడులు, వేధింపులు**
**ఆజ్యం పోస్తున్న నేతల వ్యాఖ్యలు, ప్రభుత్వ విధానాలు**
**బుల్డోజర్ న్యాయాన్ని అనుసరిస్తున్న పాలకులు**
**భారత్‌పై అమెరికా కమిషన్ తాజా నివేదిక**




భారతదేశంలో మతపరమైన స్వేచ్ఛ క్షీణిస్తోందని అమెరికా ప్రతినిధుల సభకు చెందిన ద్వైపాక్షిక సలహా సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ మత స్వేచ్ఛపై ఏర్పడిన అమెరికా కమిషన్ (యూఎస్‌సీఐఆర్‌ఎఫ్) గాంధీజీ జయంతి రోజున మన దేశానికి సంబంధించి తాజా నివేదికను విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో భారత్‌కు చెందిన ప్రముఖ నాయకులు రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని, ముస్లింలు, క్రైస్తవులపై దాడులు పెరగడానికి ప్రభుత్వ విధానాలు ఆజ్యం పోశాయని కమిషన్ వేలెత్తి చూపింది.

**ముస్లింలు, క్రైస్తవులపై దాడులు :** ఈ సంవత్సరం జనవరి–మార్చ్ నెలల మధ్యకాలంలో క్రైస్తవులపై 161 హింసాత్మక ఘటనలు జరిగాయని అమెరికా కమిషన్ తన నివేదికలో ప్రస్తావించింది. వీటిలో ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే 47 సంఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేసింది. బలవంతపు మత మార్పిడులు చేస్తున్నారన్న ఆరోపణలపై ఉత్తరప్రదేశ్‌లో జూన్, జూలై నెలలలో 20 మంది క్రైస్తవులను అరెస్ట్ చేశారని తెలిపింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత ముస్లింలను లక్ష్యంగా చేసుకొని దేశంలో కనీసం 28 దాడులు జరిగాయని చెప్పింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగాలు ముస్లిం వ్యతిరేక దాడులకు పురిగొల్పాయని తెలియజేసింది.

**నేతల ప్రసంగాలలో విద్వేషం–వివక్ష :** 'లోక్‌సభ ఎన్నికల ప్రచారం సమయంలో భారత రాజకీయ నాయకులు ముస్లింలు, ఇతర మత మైనారిటీలకు వ్యతిరేకంగా విద్వేషపూరితమైన, వివక్షాపూరితమైన ప్రసంగాలు చేశారు. ప్రతిపక్షాలకు ఓటేస్తే హిందూ విశ్వాసాలను మంటగలుపుతాయని ప్రధాని మోడీ హెచ్చరించారు. ప్రతిపక్షాలకు అధికారం ఇస్తే షరియా చట్టాన్ని విధిస్తాయని హోం మంత్రి అమిత్ షా చెప్పారు' అని అమెరికా కమిషన్ వివరించింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మైనారిటీలపై హింస, నేరాలు పెరగడంపై అమెరికా నిపుణుల బృందం ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని నివేదిక గుర్తు చేసింది. మైనారిటీలపై నిఘా పెట్టి హింసించారని, వారిని లక్ష్యంగా చే స ు కొ ని హత్యాకాండ సాగించారని, వారి ఆస్తులు ధ్వంసం చేశారని, వారిని వేధింపులకు గురి చేశారని తెలిపింది. 'ప్రభుత్వంలోని పెద్దలు తప్పుడు సమాచారం అందిస్తూ దుష్ప్రచారం సాగించారు. విద్వేష ప్రసంగాలు చేశారు. గో సంరక్షణ పేరుతో మైనారిటీలపై దాడులను ప్రేరేపించారు. జనవరిలో అయోధ్యలో రామ మందిరాన్ని ప్రారంభించిన తర్వాత ముంబయిలోని మిరా రోడ్డులో ముస్లింలపై దాడులు జరిగాయి. మతోన్మాదాన్ని రెచ్చగొట్టేలా బీజేపీ ఎమ్మెల్యేలు నితీష్ రాణే, గీతా జైన్ చేసిన ప్రసంగాలే ఈ దాడులకు ప్రేరణ ఇచ్చాయి. ఇది ఓ ఉదాహరణ మాత్రమే' అని కమిషన్ తన నివేదికలో తెలిపింది.

**బుల్డోజర్ న్యాయం :** మైనారిటీలపై దాడులకు పురిగొల్పడమే కాకుండా ప్రభుత్వంలోని పెద్దలు 'బుల్డోజన్ న్యాయాన్ని' పాటించారని కమిషన్ విమర్శించింది. అక్రమ నిర్మాణాల పేరుతో ముస్లింల ఆస్తులను ధ్వంసం చేశారని అంటూ ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఢిల్లీలోని ఆరు వందల సంవత్సరాల నాటి మసీదును కూల్చివేశారని, దీనిపై పెద్ద ఎత్తున ప్రజాగ్రహం పెల్లుబికిందని చెప్పింది. వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణకు అవకాశం కల్పించే వక్ఫ్ సవరణ బిల్లును నివేదిక తప్పుపట్టింది. ఈ బిల్లులోని నిబంధనల కారణంగా ముస్లిం సమాజం తన మత సంస్థలపై స్వయం ప్రతిపత్తిని కోల్పోతుందని తెలిపింది. 'భారతదేశంలోని ముస్లిం సమాజాలకు సంపద పంపిణీ అంటూ దుష్ప్రచారాన్ని వ్యాపింపజేసిన తర్వాత ఈ బిల్లును తీసుకొచ్చారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాని మోడీ కూడా అవమానకరంగా వ్యాఖ్యానించారు' అని ప్రస్తావించింది.

**నిరసన గళాల అణచివేత :** మత మార్పిడుల నిరోధక చట్టాలు, గోవధ చట్టాలు, ఉగ్రవాద వ్యతిరేక చట్టాలు వంటి వివక్షాపూరిత చట్టాలను అమలు చేయడం ద్వారా భారత ప్రభుత్వం మత సమాజాలను అణచివేస్తోందని, నియంత్రిస్తోందని అమెరికా కమిషన్ విమర్శించింది. మత స్వేచ్ఛ ఉల్లంఘనకు గురవుతోందంటూ మత నాయకులు, పాత్రికేయులు, మానవ హక్కుల కార్యకర్తలు సహా పలువురు గళం విప్పుతుంటే ఎలాంటి చట్టపరమైన ప్రక్రియలు పాటించకుండా వారిని అరెస్ట్ చేస్తున్నారని, కొన్ని కేసులలో సంవత్సరాల తరబడి కారాగారాలలో ఉంచుతున్నారని మండిపడింది.

**మేలోనూ నివేదిక :** ఈ ఏడాది మేలో కూడా భారత్‌ను 'ప్రత్యేక ఆందోళనకరమైన' దేశంగా పరిగణించాలని యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ సిఫార్సు చేసింది. వాస్తవానికి 2020 నుండి కమిషన్ అమెరికా ప్రభుత్వానికి పదే పదే ఈ సిఫార్సు చేస్తోంది. అయితే దానిని ఇప్పటి వరకూ ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు. కమిషన్ నివేదికపై విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ భారత ఎన్నికల ప్రక్రియలో యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ జోక్యం చేసుకుంటోందని ఆరోపించారు. 'అమెరికా కమిషన్ పక్షపాతపూరితంగా వ్యవహరించే సంస్థ. దానికి రాజకీయ అజెండా ఉంది. వార్షిక నివేదిక ముసుగులో భారత్ వ్యతిరేక ప్రచారాన్ని కొనసాగిస్తోంది. మన వైవిధ్యభరితమైన, ప్రజాస్వామిక నీతి నియమాలను అర్థం చేసుకునేందుకు ఆ సంస్థ ప్రయత్నిస్తుందని మేము అనుకోవడం లేదు. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామిక ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునేందుకు వారు చేసే ప్రయత్నాలు ఫలించవు' అని ఆయన అప్పట్లో విమర్శించారు.

# వాతావరణ మార్పుల ఎఫెక్ట్



భారత్‌లో అనూహ్యమైన వర్షాలు, పెరుగుతున్న వేడి వంటి వాతావరణ పరిస్థితులు భారత్‌లోని రైతన్నలకు కష్టాలను తెచ్చి పెడుతున్నాయి. అన్నదాతలు ఇప్పటికే పంట నష్టంతో తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయితే, ఈ వాతావరణ పరిస్థితులు వ్యవసాయంలో కొన్ని మార్పులకూ కారణమవుతున్నాయి. అనూహ్య వాతావరణ మార్పులను తట్టుకునేలా కఠిన విత్తనాలను అభివృద్ధి చేయాల్సిన పరిస్థితులు దేశంలోని వ్యవసాయ శాస్త్రవేత్తలకు ఏర్పడుతున్నది. భారత్‌లోని వ్యవసాయ పరిశోధన సంస్థలు గత కొన్నేండ్లుగా ఈ మేరకు ప్రయోగాలను చేస్తున్నాయి. భారత్ ప్రధానంగా గోధుమలు, బియ్యం ఉత్పత్తికి పేరుగాంచింది. ప్రపంచవ్యాప్తంగా ఈ రెండు పంటల విషయంలో భారత్ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉన్నది. దీంతో భారత్‌లోని వ్యవసాయ శాస్త్రవేత్తలు గోధుమ, వరి పంటలపై దృష్టిని సారించారు. దిగుబడిని పెంచి, కరువును తట్టుకునే విత్తనాలను తయారు చేసే ప్రయత్నాలను పరిశోధనా సంస్థలు చేస్తున్నాయని కొందరు వ్యవసాయ నిపుణులు చెప్తున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి పరిశోధనలు చాలా అవసరమని సూచిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో విడుదలైన ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం.. గతేడాది 70 కోట్ల కంటే ఎక్కువ మంది ప్రజలు ఆకలితో ఉన్నారు. ప్రపంచ జనాభాలో మూడోవంతు మంది ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారు. ఆహారాన్ని విశ్వసనీయంగా ఉత్పత్తి చేయగల విత్తనాల ఆవశ్యకతను ఈ పరిస్థితులు కల్పించాయి. భారత్ మాత్రమే కాకుండా, యూఎస్ ప్రభుత్వ కార్యక్రమం, ప్రయివేటు నిధులతో కూడిన ప్రాజెక్టులతో సహా ఇతర కార్యక్రమాలు ఆఫ్రికా, మధ్య అమెరికా, ఇతర ఆసియా దేశాలలో వాతావరణ పరిస్థితులను తట్టుకునే పంటలను అభివృద్ధి చేయటంలో సహాయపడుతున్నాయి. వాతావరణ ప్రభావాలకు అత్యంత ముప్పును ఎదుర్కొనే దేశాలలో భారత్ ఒకటి. దీంతో, కొత్త విత్తనాలు ప్రజలకు, ఎగుమతికి తగినంత ఆహారాన్ని ఉత్పత్తి చేసేలా చూసుకోవటం అవసరమని వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఇలాంటి కఠిన విత్తనాలు భారత్‌లో ఐదెకరాల కంటే తక్కువ వ్యవసాయ భూమిని కలిగి ఉన్న దాదాపు 12 కోట్ల మంది రైతులకు ధైర్యాన్ని కలిగిస్తాయని అంటున్నారు.





# పడకేసిన బిందు సేద్యం!

**రూ.1,107 కోట్ల చెల్లింపులకు కంపెనీలు పట్టు**



రాష్ట్రంలో బిందు సేద్యం పడకేసింది. 2024–25 సంవత్సరానికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద రాష్ట్రానికి రూ.2,673 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. ఇందులో తొలి విడతగా రూ.950 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా రూ.77 కోట్లు విడుదల చేసింది. ఈ పథకానికి కేంద్రం 33 శాతం, రాష్ట్రం 57 శాతం, రైతులు పది శాతం నిధులు వెచ్చించాలి. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఎపిఎంఐపి) కింద రాష్ట్రంలో 7.41 లక్షల ఎకరాల సాగు లక్ష్యంగా నిర్దేశించుకుంది. పంటల సాగు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు ఎపిఎంఐపి జూన్‌లో శ్రీకారం చుట్టింది. సెప్టెంబర్ 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా 2,29,864 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా అనంతపురంలో 35,394, సత్యసాయి 34,386, చిత్తూరు 24,701 అతి తక్కువ విశాఖపట్నం 141, కోనసీమ 290, పశ్చిమ గోదావరిలో 382 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. కడప జిల్లాలో 77,805 ఎకరాల లక్ష్యానికిగానూ 19,000 మంది, అన్నమయ్య జిల్లాలో 88,920 ఎకరాల లక్ష్యానికి గానూ 24,000 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 336 దరఖాస్తులను స్క్రూటినైజ్ చేసి కలెక్టర్లకు ప్రతిపాదనలను అందజేశారు. మిగితా జిల్లాల్లో దరఖాస్తులు స్క్రూటినైజ్ దశలో ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలోని ఎంఐ కంపెనీలకు గతంలో బకాయి ఉన్న రూ.1,107 కోట్లు చెల్లిస్తేనే క్షేత్రస్థాయిలో డ్రిప్ పరికరాలను ఏర్పాటు చేస్తామని పట్టుబట్టడంతో రాష్ట్రంలోని ఉన్నతాధికారులకు, క్షేత్రస్థాయిలో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఎపిఎంఐపి రాష్ట్ర ఉన్నతాధికారులు చేతులు ఎత్తేయడంతో ఎంఐ కంపెనీల నాయకులు సిఎం దృష్టికి సమస్యను తీసుకువెళ్లేందుకు సిద్ధమయ్యారు.

# చిప్‌తో చూపు ..!



టెక్నాలజీ సృష్టిస్తున్న అద్భుతాల గురించి ఎంత చెప్పినా తక్కువే..! ఎన్నో అసాధ్యాలను టెక్నాలజీ సుసాధ్యం చేస్తుంది. మానవ మెదడులో చిప్‌ను అమర్చి ఆలోచనలతోనే కంప్యూటర్‌ను, మౌస్ ను నియంత్రించింది. ఆవిష్కరణలకు పెద్దపీట వేసిన టెస్లా కంపెనీ అధినేత ఎలాన్‌మస్క్ ఆధ్వర్యంలో న్యూరోలింగ్ కంపెనీ ఈ ప్రక్రియను విజయవంతం చేసింది. తరువాతి ఆవిష్కరణగా కంటిచూపు కోల్పోయినవారు శాశ్వతంగా చూడగలగడంపై పరిశోధనలు చేస్తోంది. వివా టెక్‌లో ఎలాన్ మస్క్ ఈ విషయాన్ని ప్రకటించారు.

**చూపునిచ్చే పరికరం తయారీ :** న్యూరోలింగ్ కంపెనీ మరో అద్భుత ఆవిష్కరణపై దృష్టి పెట్టింది. ఇందుకోసం అవసరమయ్యే ప్రయోగాత్మక పరికరం అమరిక కోసం న్యూరాలింక్ యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అనుమతిని పొందినట్లు సంస్థ వెల్లడించింది. అనుకోని ప్రమాదాల్లో చూపు పోయినవారికి, పుట్టుకతో చూపులేనివారు పూర్తిగా చూడగలిగే పరికరం తయారీపై దృష్టి పెట్టింది. మెదడు నుంచి కంటికి సంకేతాలు అందే ప్రాంతంలో ఏర్పాటు చేసే ఈ చిప్ అంధులకు మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూసి అందరిలా జీవించే అవకాశం కల్పిస్తుంది. బ్రెయిన్‌లోని ఆప్టికల్ ప్రాసెసింగ్ ప్రాంతాలతో ఇది నేరుగా అనుసంధానమై ఉంటుందని వివా టెక్ ఎలాన్ మస్క్ ప్రకటించారు. **కోతిపై పరిశోధన సక్సెస్ :** మెదడు లేదా వెన్నెముక గాయాలను పూర్తి స్థాయిలో నయం చేయడం ద్వారా అంధులు తిరిగి చూడగలుగుతారని మస్క్ తెలిపారు. దశాబ్దాలుగా చీకట్లో మగ్గుతున్న వారి జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పరిశోధన ఉద్దేశం అని న్యూరాలింక్ పరిశోధకులు గతంలో చెప్పారు. మస్క్ మాట్లాడుతూ %ా% చూపు తెప్పించే ఈ బ్రెయిన్ చిప్ గురించి వివరించారు. కళ్లు లేని కోతులకు ఈ చిప్ ను అమర్చగా అవి చూడగలుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతానికి విజన్ అస్పష్టంగా ఉన్నప్పటికీ మనిషి మెదడులో ఈ చిప్ అమర్చే సమయానికి నాణ్యత మెరుగుపడుతుందన్నారు. ఈ చిప్ అమర్చిన తరువాత ఏ కోతి చనిపోవడం కానీ, తీవ్రంగా గాయపడటం కానీ జరగలేదన్నారు. మస్క్ చెప్పినట్లుగా ఈ చిప్ అందుబాటులోకి వస్తే వైద్యపరంగా అదో విప్లవం అవుతుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఈ చిప్‌తో సాధారణ మనుషుల్లా చూడొచ్చు : మస్క్

చూపును తెప్పించే బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్ఫేస్ పరికరంపై చాలా ఏళ్లుగా పరిశోధనలు జరుగుతున్నాయి. బ్రెయిన్ ఇంప్లాంట్ ద్వారా 2020లో ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు బయోనిక్ ఐ రూపొందించారు. 2021 లో స్పెయిన్ శాస్త్రవేత్తలు ఆర్టిఫిషియల్ రెటీనాను అమర్చారు. కళ్ళజోడుకు అమర్చిన ఈ ఆర్టిఫిషియల్ రెటీనా లైట్ ను గుర్తించి ఎలక్ట్రికల్ సిగల్స్ ద్వారా సమాచారాన్ని మెదడుకు అందిస్తుంది. మస్క్ అభిప్రాయం ప్రకారం .. ఈ పరికరాల వల్ల కలుగుతున్న ఉపయోగం చాలా తక్కువ. న్యూరాలింక్ తయారు చేసిన చిప్‌తో అందులో సాధారణ మనుషుల్లా చూడొచ్చు అన్నది మస్క్ చెబుతున్న మాట.

**సందేహాలు :** ఖఈ చిప్ పైన ప్రపంచవ్యాప్తంగా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చిప్ అమర్చిన కోతులకు పుట్టుకతోనే చూపు లేదా ? లేక మధ్యలో చూపు కోల్పోయాయా ? చిప్ అమర్చిన కోతులు ఇక ఎప్పటికీ చూపు కోల్పోయే ప్రమాదం లేదా ? వంటి సందేహాలు కలుగుతున్నాయి. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ %ా% న్యూరో ఇంటర్ఫేస్ చిప్ ఇన్వర్షన్ మెకానిజం ద్వారా కోతుల్లో జరుగుతున్న పరిశోధనలు వాటి ద్వారా వస్తున్న వార్తలు మనము చదువుతూ చూస్తూ ఉన్నామని, కోతుల్లో చేసిన పరిశోధనలు కొంతవరకు సత్ఫలితాలిచ్చినట్లు చూశాం కానీ సంతృప్తికరమైన అనుకున్న విధంగా లక్ష్యాలు సాధించలేదన్న విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలన్నారు. కోతుల్లో అవి 100 శాతం సఫలమైతే మనుషుల్లో కూడా అలాంటి ఫలితాలను మనం ఆశించవచ్చునన్నారు. ప్రకృతిసిద్ధంగా వచ్చిన ఈ పద్ధతులను లేకపోతే జీవంతోపాటు వచ్చిన ఇవి జీన్స్‌తో లింక్ అయి ఉన్న పలు జ్ఞానేంద్రియాలను ఒక చిప్‌తో నియంత్రించడం అనేది ఒక పరిశోధనలో భాగమని అయితే ఇది ఎంతవరకు సత్ఫలితాలను ఇస్తుందో వేచి చూడాలని చెప్పారు. బ్లైండ్ సైడ్ చిప్ ఎలా పనిచేస్తుందన్న విషయమై ఇప్పటికైతే ఎలాంటి స్పష్టత లేదు. అయితే మెదడు నుండి కంటికి సంకేతాలు పంపగలగడం ఈ చిప్ తో సాధ్యమైతే కనుక కోట్లమంది అంధుల జీవితాల్లో వెలుగు వచ్చినట్లే..!



# అరటి రైతు దిగాలు

**నిరాశాజనకంగా ధర.. దసరా, దీపావళి పైనే ఆశలు**

అరటి రైతులకు సీజన్‌లోనూ ఊరట లభించడం లేదు. ఓ వైపు ముహూర్తాలు, మరోవైపు దసరా నవరాత్రులు ప్రారంభం కానున్నప్పటికీ ధరలు మాత్రం ఆశాజనకంగా లేవు. గత సీజన్ కంటే ఈ ఏడాది ఒక్కో గెలపై రూ.100 నుంచి రూ.200 వరకూ ధర పతనమైంది. పండుగ వేళ మంచి ధర పలుకుతుందనుకున్న రైతులకు నిరాశే ఎదురైంది. గతేడాది ఇదే సీజన్‌లో కర్పూర రకం అరటి గెల రూ.300 నుంచి రూ.400 వరకూ ధర పలికింది. ప్రస్తుతం రూ.110 నుంచి రూ.270 మించడం లేదు. చక్రకేళి రకం గెల గత సీజన్‌లో రూ.550 కాగా, ప్రస్తుతం రూ.280కు పతనమైంది. అమృతపాణి రకం కూడా ఇదే బాటలో పయనిస్తోంది. గతేడాది గెల రూ.350 ఉండగా, ప్రస్తుతం రూ.250కు దిగజారింది. మిగిలిన రకాల అరటి పండ్ల ధరలూ ఇలాగే పతమయ్యాయి. ఉమ్మడి తూర్పుగోదావరిలో ఎక్కువగా తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాలో అరటి సాగు చేస్తున్నారు. కాకినాడ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో అరటి సాగు ఉంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 45 వేల ఎకరాల్లో అరటి సాగవుతోంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, అంబాజీపేట మండలాల్లో విస్తారంగా సాగులో ఉంది. తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, తాళ్లపూడి మండలాల్లోనూ అరటిని అధికంగా సాగు చేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 28 వేల మంది అరటిపై ఆధారపడి జీవిస్తున్నారు. రావులపాలెం మార్కెట్ నుంచి ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కోల్‌కత్తా తదితర రాష్ట్రాలకు అరటి పండ్లు ఎగుమతి చేస్తున్నారు. రావులపాలెం, ఆత్రేయపురం అరటికి మంచి డిమాండ్ ఉంటుంది. సైజు, నాణ్యతతో పాటు రుచి, సువాసనను ఇక్కడి అరటి పండ్లు కలిగి ఉంటాయి.

## సోలో పాన్ ఇండియా కోసం
# చరణ్ రాజీ లేని పోరాటం !



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ స్టార్ మేకర్ సుకుమార్ అనూహ్యంగా దుబాయ్‌లో కనిపించడంతో నెట్టింట రచ్చ మొదలైన సంగతి తెలిసిందే. ఇద్దరు తమ ప్రాజెక్ట్ డిస్కషన్ లో భాగంగానే దుబాయ్‌లో సిట్టింగ్ వేసినట్లు మీడియా కథనాలు అంతకంతకు వెడెక్కించాయి. ఆర్సీ 16 పూర్తి కాకుండానే ఆర్సీ 17 కూడా పట్టాలెక్కించే ప్లాన్‌లో భాగంగానే ఇద్దరు దుబాయ్‌లో మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారని ప్రచారం జరిగింది. రామ్‌చరణ్ ఆర్సీ 16కి బ్రేక్ ఇచ్చి మరీ దుబాయ్ వెళ్లడంతో ఏదో ముఖ్యమైన పనే అనుకున్నారంతా. కానీ ఇలా ఓ వేడుక కోసం వెళ్లారన్నది ఇప్పుడే తెలుస్తోంది. ప్రస్తుతం రామ్ చరణ్ ఫోకస్ అంతా ఆర్సీ 16పైనే ఉంది.

# నికితా శర్మ ప్రత్యేక శైలి

నికితా శర్మ ఇన్‌స్టాగ్రామ్‌లో తన ఎంగేజింగ్ పోస్ట్‌లతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమె పాపులర్ హిందీ టెలివిజన్ షోలలో తన పాత్రలకు మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె నటనా జీవితం 2013లో ఆమె మొదటి షో, వి ది సీరియల్‌తో ప్రారంభమైంది. ఆమె దో దిల్ ఏక్ జాన్, స్వరాగిణి – జోడేన్ రిష్టన్ కే సుర్, మహాకాళి ౹ అంత్ హీ ఆరంభ్ హై, శక్తి – అస్తిత్వ కే ఎహసాస్ కి, మరియు ఫిర్ లౌట్ ఆయీ నాగిన్ చిత్రాలలో ఆమె నటనకు ప్రసిద్ధి చెందింది. ఇటీవల, ఆమె ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ఒకటి ట్రెండింగ్‌లో ఉంది. ఆమె తాజా చిత్రాలను అభిమానులు పంచుకుంటున్నారు మరియు చర్చించుకుంటున్నారు. చాలా మంది మెచ్చుకునే ప్రత్యేకమైన శైలి నికితాది. ఆమె తన లుక్స్‌లో సింప్లిసిటీతో పాటు గాంభీర్యాన్ని మిళితం చేసింది. ఆమె ఫాలోవర్లు ఆమె ఫ్యాషన్ ఎంపికలను అభినందిస్తున్నారు. నికితా శర్మ యొక్క తాజా ఫోటోలు నిర్మలమైన ఇంకా ఆకర్షణీయమైన శక్తిని ప్రసరింపజేస్తాయి, ఆమె పంచుకున్న ఇన్‌స్టాగ్రామ్ క్యాప్షన్ యొక్క సారాంశాన్ని అందంగా పొందుపరిచింది: తనలోని చంద్రుని ప్రశాంతమైన చల్లదనాన్ని బయటకు తీసుకురావడానికి సరైన వ్యక్తిని తీసుకుందని ఆమె భావించింది."



# 'సుజల్' సిరీస్ సీక్వెల్ ట్రైలర్..




కోలీవుడ్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ సుజల్ : ది వోర్టెక్స్ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆ సిరీస్ కు సీక్వెల్ రానుంది. హీరోయిన్ ఐశ్వర్య రాజేశ్ తో పాటు కదీర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. బ్రహ్మ జి – అనుచరణ్ మురుగేయాన్ దర్శకత్వం వహించగా.. విక్రమ్ వేదా చిత్రం ఫేమ్ గాయత్రి, పుష్కర్ నిర్మిస్తున్నారు. ఆర్.పార్తిబన్, హరీశ్ ఉత్తమన్, శ్రియారెడ్డి కీలకపాత్రల్లో నటించిన ఆ సిరీస్.. ఫిబ్రవరి 28 నుంచి అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే సీక్వెల్ పై మంచి అంచనాలు ఉండగా.. తాజాగా మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఆ ట్రైలర్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారి.. అందరినీ ఆకట్టుకుంటోంది. "నేను చేసింది మర్డరా లేకుంటే నా చెల్లిని హతమార్చినవాడిని చంపి తీసుకున్న రివెంజా అని నాకు అర్థం కావట్లేదు" అంటూ ఐశ్వర్య రాజేశ్ వాయిస్ ఓవర్ తో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. ఆమె ఓ క్రైమ్లో ఇరుకున్నట్లు తెలుస్తోంది. ఆమె తరఫున వాదించి విడిపించేందుకు అడ్వకేట్ చెల్లప్ప ముందుకొస్తారు. అయితే అనుకోకుండా ఆయన మృతి చెందుతాడు. దీంతో ఆ కేసును చక్రవర్తి అనే వ్యక్తికి అప్పజెప్పుతారు పోలీసులు. అయితే ఈ కేసులో 8 మంది యంగ్ అమ్మాయిలే సస్పెక్ట్స్ అన్నట్లుగా తెలుస్తుంది. మరి చక్రవర్తి ఈ కేసును ఎలా ఛేదిస్తాడు? ఆ అమ్మాయిలు నిజంగా మర్డర్ చేశారా? అన్న అంశాలతో సిరీస్ సాగనున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా సుజల్ 2 ట్రైలర్ ఉత్కంఠభరితంగా సాగిందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. దీంతో సీక్వెల్ సీజన్ కూడా మరింత ట్విస్టులతో ఉండనున్నట్లు తెలుస్తోంది. పుష్కర్– గాయత్రి మార్క్ క్లియర్ గా కనిపిస్తోంది. తమ నరేషన్ తో మరోసారి మ్యాజిక్ చేయనున్నారని క్లియర్ గా తెలుస్తోంది. అలా సిరీస్ పై



## పేరాబత్తుల విజయమే పట్టభద్రుల
# సమస్యలకు పరిష్కారం
## పలు గ్రామాల్లో బత్తుల ముమ్మరంగా ప్రచారం


**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** ఎన్డీఏ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయమే పట్టభద్రుల సమస్యలకు పరిష్కారమని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. బుధవారం కోరుకొండ,రాజానగరం మండలంలోని బూరుగుపూడి, దోసకాయలపల్లి, నిడిగట్ల, నందరాడ తదితర గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. బూరుగుపూడి సచివాలయం సిబ్బంది, నిడిగట్ల వికాస్ ఫార్మసీ కాలేజీ అధ్యాపకసిబ్బంది, దోసకాయలపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని కలిసి వారి సమస్యలపై చర్చించారు. అనంతరం బత్తుల మాట్లాడుతూ ఈనెల 27 జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ,ఉపాధ్యాయులు, ఎన్డీఏ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## భైరవపట్నం పునరావసం కేంద్రంలో వసతుల కల్పనపై
# ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చర్చ



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని ఏ ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చింతూరు డివిజన్ నాలుగు రోజుల పర్యటన సందర్భంగా కూనవరం మండలంలోని పోలవరం పునరావస కాలనీ నిర్మిస్తున్న భైరవపట్నంలో వసతులు కల్పనపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ కల్పశ్రీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పునరావస కేంద్రంలోని ఏర్పాటు చేయవలసిన వసతుల కల్పనపై ఏ ఎస్ ర్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాలలో ఏర్పాటు చేసే వసతుల కల్పనపై అధికారులకు అవగాహన కల్పించారు. వసతుల కల్పనపై తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ సబ్ కలెక్టర్ కల్పశ్రీ, అధికారులుపాల్గొన్నారు.

# గెలిచినా ఓడినా అప్పటి వరకు రోహిత్ శర్మనే కెప్టెన్



టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీకి అన్ని విధాలా సిద్ధమైంది. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ కెప్టెన్సీలో దుబాయ్ వేదికగా జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ సమరంలో అడుగుపెట్టబోతోంది. ఈసారి ఎలాగైనా ఛాంపియన్స్ గానే భారత్‌లో అడుగుపెట్టాలని గట్టి పట్టుదలతో ఉంది. వన్డే వరల్డ్ కప్ –2023లో ఫైనల్ వరకూ భారత్ ను తీసుకెళ్లిన రోహిత్ శర్మ.. అనంతరం తన కెప్టెన్సీలో టీ20 వరల్డ్ కప్‌ను దక్కించుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీని కూడా దక్కించుకోవాలని భారత్ కృతనిశ్చయంతో ఉంది. ఇటీవల ఇంగ్లండ్ ను క్లీన్ స్వీప్ చేసిన భారత జట్టు.. అదే ఊపులో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు సిద్ధంగా ఉంది. ఈ ట్రోఫీలో భాగంగా గురువారం (ఫిబ్రవరి 20) భారత్ తన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ తో తలపడనుంది.రోహిత్ కెప్టెన్సీ గురించి భారత మాజీ క్రీడాకారుడు మహమ్మద్ కైఫ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఒక వేళ ఈ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో భారత్ విఫలమైనా రోహిత్ శర్మ కెప్టెన్సీకి వచ్చిన నష్టమేమీ లేదంటూ.. ఓ యూట్యూబ్ చిట్ చాట్ లో మహమ్మద్ కైఫ్ అన్నాడు. రోహిత్ శర్మ ఇంకా చాలా కాలం టీమిండియా కెప్టెన్ గా కొనసాగుతాడని చెప్పుకొచ్చాడు. 2027 వన్డే ప్రపంచ కప్ కూడా రోహిత్ శర్మ కెప్టెన్సీలోనే భారత్ ఆడనుందని మహమ్మద్ కైఫ్ చెప్పాడు. హిట్ మ్యాన్ రోహిత్ కెప్టెన్సీలో భారత్ కు 72.5 శాతం విజయాలు లభించాయని.. అందుకే ఇంకా మరింత కాలం రోహిత్ టీమిండియా కెప్టెన్ గా కొనసాగుతాడని కైఫ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.క్రికెట్ లో విజయాలు సాధిస్తే పొగడ్తలు, ఓటమి పాలైతే విమర్శలు సాధారణమే. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ విఫలం కావడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాతో పాటు సీనియర్ క్రికెటర్లు కూడా రోహిత్ శర్మ రిటైర్మెంట్ కు సమయం వచ్చిందని కామెంట్ల వర్షం కురిపించారు. సునీల్ గవాస్కర్ లాంటి వాళ్లు కూడా రోహిత్ కు రిటైర్ అవాల్సిన సమయం వచ్చింది అనుకుంటా అని కామెంట్లు చేయడం గమనార్హం. రిటైర్మెంట్ విషయంలో వస్తున్న వార్తలపై రోహిత్ తన బ్యాటింగ్, కెప్టెన్సీతోనే సమాధానం ఇచ్చాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సెమీఫైనల్ చేరే నాలుగు జట్లు ఇవే !




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. మరికొద్ది గంటల్లో ఆతిథ్య పాకిస్థాన్–న్యూజిలాండ్ మధ్య ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌తో ఈ మినీ ప్రపంచకప్‌కు తెరలేవనుంది. 8 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఈ టోర్నీ జరుగుతుండగా.. మ్యాచ్‌లన్నీ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం కానున్నాయి.ఈ టోర్నీలో టాప్–8 ర్యాంకింగ్స్ కలిగిన జట్లు తలపడుతున్నాయి. ఈ 8 టీమ్స్‌ను రెండు గ్రూప్‌లు విభజించారు. ప్రతీ జట్టు తమ గ్రూప్‌లోని ప్రత్యర్థితో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఈ లెక్కన ప్రతీ టీమ్ మూడేసి లీగ్ మ్యాచ్‌లు ఆడుతాయి. లీగ్ దశ ముగిసిన అనంతరం రెండు గ్రూప్‌ల్లో టాప్–2లో నిలిచిన జట్లు సెమీఫైనల్ చేరుతాయి.ఈ టోర్నీలో టాప్–8 ర్యాంకింగ్స్ కలిగిన జట్లు తలపడుతున్నాయి. ఈ 8 టీమ్స్‌ను రెండు గ్రూప్‌లు విభజించారు. ప్రతీ జట్టు తమ గ్రూప్‌లోని ప్రత్యర్థితో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఈ లెక్కన ప్రతీ టీమ్ మూడేసి లీగ్ మ్యాచ్‌లు ఆడుతాయి. లీగ్ దశ ముగిసిన అనంతరం రెండు గ్రూప్‌ల్లో టాప్–2లో నిలిచిన జట్లు సెమీఫైనల్ చేరుతాయి. గ్రూప్–బీ నుంచి సెమీస్ రేసు కోసం సౌతాఫ్రికా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య తీవ్ర పోటీ ఉండనుంది. ఇంగ్లండ్ కంటే సౌతాఫ్రికా, ఆసీస్ బలంగా కనిపిస్తున్నాయి. సౌతాఫ్రికాలో స్పిన్నర్ కేశవ మహారాజ్ కీలక పాత్ర పోషించనున్నాడు. ఆస్ట్రేలియాకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఆ జట్టును గాయాల బెడద వేధిస్తున్నా.. సీనియర్ ఆటగాళ్లు లేకపోయినా ఐసీసీ టోర్నీల్లో మెరుగైన రికార్డ్ ఉంది.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com